TGTEL/25/A0827

# ప్రజా దివాస్

తెలుగు దినపత్రిక

prajadivvs57@gmail.com

విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా.. ? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా ... ? అయితే రండి ... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

సెల్ : 9440060406

నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టల్‌లు కావలెను...

సంపుటి : 3 సంచిక : 145 | మంగళవారం 19-05-2026 | ఎడిటర్: ఎస్ ఎన్ డి మౌనిక రవికుమార్ | పేజీలు : 8 వెల 3 /-

# అమెరికా

## మినహాయింపులు లేకున్నా..

. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోళ్లు




2లో

# మరింత పటిష్ఠంగా భారత్-నార్వే బంధం

- ఇంధనం, ఆవిష్కరణలు, సాంకేతికతలలో సహకారం
- ఇరు దేశాల మధ్య గ్రీన్ స్ట్రాటజిక్ పార్ట్‌నర్‌షిప్ ఏర్పాటు
- నార్వే పర్యటనలో ప్రధాని మోడీ కీలక ప్రకటన



2లో

## పేర్ని నానీ.. ఏది పడితే అది మాట్లాడితే ప్రజలు నమ్మరు: కొనకళ్ల



మచిలీపట్నం: మాజీ మంత్రి పేర్ని నానిపై ఏపీఎస్ ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్టీసీపై తప్పుడు ప్రచారంతో ప్రభుత్వంపై బురదచల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మచిలీపట్నంలో కొనకళ్ల మీడియాతో మాట్లాడారు. "ఆర్టీసీని ప్రైవేటుపరం చేస్తున్నామని పేర్ని నానికి ఎవరు చెప్పారు? ఫేజ్-1లో ఒక్క ఎలక్ట్రిక్ బస్సు కొనలేదని ఆయన విమర్శలు చేస్తున్నారు. రవాణాశాఖ మంత్రిగా నాని పనిచేశారు కదా.. ఫేజ్-1 నిబంధనలు తెలుసుకో. 40 లక్షలకు పైబడి జనాభా ఉన్న నగరాల్లోనే ఎలక్ట్రిక్ బస్సులు తిప్పాలని గతంలో కేంద్రం నిబంధనల్లో స్పష్టంగా పేర్కొంది. అంత జనాభా ఉన్న నగరాలు మన రాష్ట్రంలో లేవు. అందుకే ఆనాడు రాష్ట్రానికి ఆ బస్సులు రాలేదు.

2లో..

# కేరళ సిఎంగా సతీశన్ ప్రమాణం

## ఆయనతోపాటు 20 మంది మంత్రులకు ఛాన్స్

### హాజరైన రాహుల్, ప్రియాంక, ఖర్గే, రేవంత్ రెడ్డి





కేరళ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వీడీ సతీశన్ కేరళ రాష్ట్ర కొత్త ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. సోమవారం ఉదయం గవర్నర్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. తిరువనంతపురంలోని సెంట్రల్ స్టేడియంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున ఖర్గే.. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొన్నారు. కాగా, మొత్తం 20 మందితో మంత్రివర్గం ఏర్పాటు అయింది. సతీశన్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయగా.. 20 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. 20 మందిలో 14 మంది తొలిసారిగా బాధ్యతలు చేపట్టినవారే కావడం గమనార్హం. సామాజిక, ప్రాంతీయ, మిత్రపక్షాల సమీకరణాలను పరిగణనలోకి తీసుకుని కాంగ్రెస్ అధిష్ఠానం మంత్రులను ఎంపిక చేసింది.

2లో..

## అన్ని రాష్ట్రాల హైకోర్టులకు

# సీజేఐ సూచనలు



దిల్లీ: అన్ని రాష్ట్రాల హైకోర్టు సీజేలకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ సూచనలు చేశారు. కేసుల విచారణలో సుప్రీంకోర్టు అనుసరిస్తున్న విధానాన్ని పాటించాలని సూచించారు. సోమ, శుక్ర వారాల్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణలు చేయాలన్నారు. ఇవాళ సుప్రీంకోర్టులోని అన్ని బెంచ్‌లలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణ జరిగింది. కేసు విచారణ వర్చువల్‌గా ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరిగిందని న్యాయవాది ముకుల్ రోహత్గీ అన్నారు. హైకోర్టుల్లోనూ ఇలాగే జరిగేలా చూడాలని సీజేఐకి విజ్ఞప్తి చేశారు. దీంతో స్పందించిన సీజేఐ.. గత శుక్రవారమే హైకోర్టుల సీజేలకు సూచనలు చేశామన్నారు.

# న్యూక్లియర్ ఆర్థిక వ్యవస్థలో నమ్మకమైన భాగస్వామిగా ఏపీ: మంత్రి నారా లోకేశ్




- భవిష్యత్ న్యూక్లియర్ ఆర్థిక వ్యవస్థలో ఏపీని గ్లోబల్ భాగస్వామిగా తీర్చిదిద్దుతాం: నారా లోకేశ్
- దిల్లీలో 'యూఎస్ ఎగ్జిక్యూటివ్ న్యూక్లియర్ మిషన్ టు ఇండియా' సదస్సులో ప్రసంగం
- భారత్-అమెరికా భాగస్వామ్యంలో తదుపరి కీలక రంగం న్యూక్లియర్ ఎనర్జీ అని వ్యాఖ్య
- ఏపీకి బలమైన పోర్టులు, పారిశ్రామిక కారిడార్లు, పవర్ ఇన్‌ఫ్రా ఉన్నాయని వెల్లడి
- విశాఖను ఏఐ, డేటా సెంటర్ హబ్‌గా అభివృద్ధి చేస్తున్నామని స్పష్టం
- 6 గిగావాట్ల డేటా సెంటర్లు విశాఖలో ఏర్పాటు కానున్నాయని వెల్లడింపు
- క్లీన్ ఎనర్జీ రంగంలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడుల లక్ష్యం

దిల్లీ: భవిష్యత్ న్యూక్లియర్ ఆర్థిక వ్యవస్థలో ఆంధ్రప్రదేశ్‌ను నమ్మకమైన గ్లోబల్ భాగస్వామిగా నిలబెట్టడమే తమ ధ్యేయమని రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ అన్నారు. ప్రపంచ న్యూక్లియర్ ఎనర్జీ పరిశ్రమ కొత్త దశలోకి ప్రవేశిస్తున్న నేపథ్యంలో ఇది కీలకంగా మారుతుందని చెప్పారు. దిల్లీలో న్యూక్లియర్ ఎనర్జీ ఇన్‌స్టిట్యూట్ , యూఎస్-ఇండియా స్ట్రాటజిక్ పార్టనర్‌షిప్ ఫోరం సంయుక్తంగా నిర్వహించిన 'యూఎస్ ఎగ్జిక్యూటివ్ న్యూక్లియర్ మిషన్ టు ఇండియా' సదస్సుకు లోకేశ్ అతిథిగా హాజరై మాట్లాడారు. భారత్-అమెరికా సహకారం ఇప్పటికే సాంకేతికత, రక్షణ, సెమీకండక్టర్లు, క్లీన్ ఎనర్జీ వంటి రంగాల్లో మార్పులు తెచ్చిందన్నారు. ఆ వ్యూహాత్మక భాగస్వామ్యంలోని తదుపరి ప్రధాన అధ్యాయం న్యూక్లియర్ ఎనర్జీ కాగలదని తాను బలంగా నమ్ముతున్నట్లు చెప్పారు.

## విశాఖ కేజీహెచ్‌లో సీఓసీ హిమోగ్లోబినోపతీస్ సెంటర్ ప్రారంభం




విశాఖపట్నం: గిరిజనుల సంరక్షణ, సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందని మంత్రి సంధ్యారాణి తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో సికిల్ సెల్ వ్యాధిని ముందస్తుగా గుర్తించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని చెప్పారు. సికిల్ సెల్ వ్యాధి బాధితులకు అండగా.. విశాఖ కేజీహెచ్‌లో సెంటర్ ఆఫ్ కాంపిటెంట్ హిమోగ్లోబినోపతీస్ సెంటర్‌ను కూటమి నేతలతో కలిసి ఆమె ప్రారంభించారు.

2లో

## ప్రమాదాల సమయంలో 'గోల్డెన్ అవర్'కీలకం

- తక్షణం స్పందిస్తే ప్రమాదాల నివారణ సాధ్యం
- మాక్ డ్రిల్ ప్రారంభించిన మంత్రి పొంగులేటి




2లో

ప్రకృతి విపత్తుల సమయంలో ప్రజల ప్రాణాలను కాపాడడం, వీలైనంత వరకూ ఆస్తులకు నష్టం కలగకుండా చూడడమే లక్ష్యంగా ప్రభుత్వ పనిచేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. సిఎం రేవంత్ రెడ్డి సూచనల మేరకు ప్రపంచస్థాయి సాంకేతికతతో విపత్తు రక్షణ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న విపత్తు నిర్వహణ మాక్ ఎక్సర్‌సైజ్‌లలో భాగంగా, హైదరాబాద్‌లోని నె÷-లకెస్ రోడ్ హెచ్‌ఎండీఏ గ్రౌండ్స్ వద్ద సోమవారం నిర్వహించిన మాక్ డ్రిల్‌ను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. అనంతరం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో వివిధ శాఖల ఉన్నతాధికారులతో విపత్తు నిర్వహణపై సమీక్ష నిర్వహించారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న

# హోం మంత్రి అనిత



2లో

## బండి సంజయ్ తప్పు చేయలేదు: రాంచందర్‌రావు



2లో

# ఈపీసెట్ 2026 లో ఎంజేపి విద్యార్థుల హవా

- 516 ర్యాంక్ సాధించిన హర్షిణి
- అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో ఐదువేల లోపు ర్యాంకులు
- ఇంజనీరింగ్ లో 10వేల లోపు ర్యాంకులు
- విద్యార్థులకు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం అభినందన

2లో




మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాసంస్థల సొసైటీ విద్యార్థులు ఈఏపీసెట్-2026 ఫలితాల్లో ప్రతిభ కనబరిచారు. అగ్రికల్చర్ , ఫార్మసీ మరియు ఇంజనీరింగ్ విభాగంలో ఉన్నత విద్యా కోర్సుల కోసం నిర్వహించిన ఈ ప్రవేశ పరీక్షలో 3781 మంది విద్యార్థులు క్వాల్గి అయ్యారు.

# సంపాదకీయం

## కథగా కల్పనగా.. చరిత్ర!

చారిత్రక నవలా రచన కేవలం వాస్తవాలు, గణాంకాలతో మాత్రమే రూపొందదు. "నాకు చారిత్రక కల్పన అంటే ఇష్టం, ఎందుకంటే అందులో ఒక అక్షరసత్యం ఉంటుంది. ఒక భావోద్వేగ సత్యం ఉంటుంది. రచయిత కల్పనలో సృష్టించడానికి ప్రయత్నించేది ఆ భావోద్వేగ సత్యాన్నే" అని జువెల్ పార్కర్ రోడ్స్ అంటారు.
సరిగ్గా రాయబడని చారిత్రక కాల్పనిక నవల (హిస్టారికల్ ఫిక్షన్) పాఠకుడిని గత కాలానికి తీసుకు వెళ్లడంలో విఫలమవుతుంది. పాత్రలకు జీవం పోయడంలో విఫలమవుతుంది. అది పాఠకుడిని ఏడ్పించడంలో, నవ్వించడంలో, బాధపడేలా చేయడంలో, సానుభూతి చూపించేలా చేయడంలో, ద్వేషించేలా చేయడంలో విఫలమవుతుంది. అందులోని పాత్రలు నిజం కానంత మంచివిగా లేదా చెడ్డవిగా అనిపిస్తాయి. అందులో కాలవిరుద్ధమైన అంశాలు ఉంటాయి. మూస ధోరణులు ఉంటాయి. దాని రచనా శైలి పాఠకుడి దృష్టిని కథనం నుంచి మళ్లిస్తుంది. వీటన్నిటికీ కారణం ఆ రచయిత రచనా సమయంలో ఎదురయ్యే క్లిష్ట సమస్యలను, సవాళ్ళను అధిగమించలేక పోవడమే!
చారిత్రక నవల రాయడంలో రచయిత ఎదుర్కొనే ప్రధాన సమస్య పరిశోధనలో కూరుకుపోవడం. ఉదాహరణకు-- 1565లో విజయనగర సామ్రాజ్యంలో మహర్నవమి దిబ్బదగ్గర జరిగే దసరా ఉత్సవాలలో అమ్మబడిన ఒక ఇడ్లీ ఖచ్చితమైన ధర ఎంత? అనే దానిపై నెలల తరబడి పరిశోధన చేసి, చివరికి ఒక్క అధ్యాయం కూడా రాయలేమని గ్రహించడం చాలా సులభం. ఇక్కడ సమస్య ఏమిటంటే, సమాచార సేకరణ ఎప్పుడు ఆపాలో తెలియకపోవడం. ఆనాటి ప్రపంచం సజీవంగా ఉన్నట్లు అనిపించడానికి మనకు తగినంత వివరాలు అవసరమే, కానీ మనం ఒక నవలా రచయితకు బదులుగా ఒక విద్యావేత్తగా మారిపోయేంత ఎక్కువగా ఆ వివరాలు ఉండకూడదు. సమాచారాన్ని కుప్పగా పోయడాన్ని (ణబఎజూఊఅస్త్ర శీట ఊఅటశీతీఎ్‌ఊశీఅ) నివారించడమే అసలైన సవాలు. రాజకీయాలు, సంస్కృతి, దుస్తులు, భాష, దైనందిన జీవితం వంటి విషయాల గురించి కచ్చితమైన పరిశోధన అవసరం. కానీ అంతిమంగా పాఠకులకు కావలసింది ఒక కథే గానీ, పాఠ్య పుస్తకం కాదు. వాస్తవాలను కథనంలో సహజంగా అల్లడమే ఇక్కడ అసలు పని.
చారిత్రక నవలలు రాయడంలో ఎదురయ్యే మరో సమస్య కాలదోషాలను నివారించడం. అప్పటికి ఇంకా ఉనికిలోలేని పదాలను, జాతీయాలను ఉపయోగించడం. మనం ఆధునిక భాషలో రాస్తే అది అప్రామాణికంగా అనిపించవచ్చు. పాతకాలపు భాషను ఉపయోగిస్తే అది చదవడానికి కష్టంగా అనిపించవచ్చు. కష్టంగా లేకుండా, చారిత్రకం అనిపించే సహజమైన భాషా ధోరణిని సాధించడం అనుకున్నంత సులభం కాదు. మాట్లాడే విధానంలో ఒక "మధ్యేమార్గాన్ని" కనుగొనడం చాలా కష్టం. గ్రాంథిక తెలుగు లేదా ప్రాచీన మాండలికాలను ఖచ్చితంగా అనుకరించడానికి ప్రయత్నిస్తే, ఆ పుస్తకం చదవడానికి వీలు లేకుండా పోతుంది. మరీ ఆధునికంగా ఉంటే చారిత్రక నేపథ్యం కలిగించాల్సిన మాయ తొలగిపోతుంది. విజయవంతమైన చారిత్రక కల్పన సాధారణంగా ఆ కాలపు భాష తాలూకు శైలీకృత రూపాన్ని ఉపయోగిస్తుంది.

ఎడిటర్ చైతన్య

## కేరళ సిఎంగా సతీశన్ ప్రమాణం

మొదటిపేజీ తరువాయి
దీంతో దశాబ్దం తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్) తిరిగి అధికారంలోకి వచ్చింది. కేరళ ప్రతిపక్ష నాయకుడిగా బాధ్యతలు చేపట్టిన మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు రేవంత్‌రెడ్డి, సిద్ధరామయ్య, సుఖ్వీందర్ సింగ్ సుఖు, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ తదితరులు హాజరయ్యారు. పార్టీ వర్గాలు వెల్లడించిన వివరాల ప్రకారం.. సీఎం సతీశన్ ఆర్థిక, ఓడరేవుల శాఖలతో సహా పలు కీలక పోర్ట్‌ఫోలియోలను తనవద్దే ఉంచుకునే అవకాశం ఉంది. సీనియర్ కాంగ్రెస్ నేత రమేష్ చెన్నితాలకు విజిలెన్స్‌తో పాటు హోం శాఖ బాధ్యతలను అప్పగించనున్నట్లు తెలుస్తోంది. కేరళ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సన్నీ జోసెఫ్‌కు రెవెన్యూశాఖ కేటాయించాలని యూడీఎఫ్ నిర్ణయం తీసుకుంది. ఇకపోతే కొచ్చికి సమీపంలోని నెట్టూర్‌లో 1964లో వీడీ సతీశన్ జన్మించారు. వృత్తిరీత్యా న్యాయవాది అయిన ఆయన.. సామాజిక కార్యకర్తగానూ పేరొందారు. కేరళ విద్యార్థి విభాగంతో ఆయన రాజకీయ ప్రస్థానం మొదలైంది. తర్వాత యూత్ కాంగ్రెస్‌లో చేరి, పార్టీని బలంగా ముందుకు తీసుకెళ్లారు. తర్వాత కాంగ్రెస్‌లో ఒక్కో మెట్టూ ఎక్కుతూ ప్రజానేతగా, సంస్కరణాభిలాషిగా ఎదిగారు. 2001లో పరావుర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బరిలో నిలిచి, వరుసగా ఆరుసార్లు విజయం సాధించారు. 2021లో ఆయన కెరీర్ మలుపు తిరిగింది. ఆ ఎన్నికల్లో ఎల్‌డీఎఫ్ గెలుపొందగా.. యూడీఎఫ్ విపక్షానికే పరిమితమైంది. కానీ ఆయన అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా నియమితులయ్యారు. అవినీతి, గోల్డ్ స్మగ్లింగ్ వివాదం, శాంతి భద్రతలు, పరిపాలనాపరమైన వైఫల్యాలను ఎత్తిచూపి పినరయి విజయన్ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టారు. అందుకే ప్రస్తుతం సీఎం ఎంపిక కోసం ఏఐసీసీ పరిశీలకులు జరిపిన అభిప్రాయ సేకరణలో కూడా ఎమ్మెల్యేలు, ప్రజలు సతీశన్‌కే మద్దతు ఇచ్చారు.

## బండి సంజయ్ తప్పు చేయలేదు: రాంచందర్‌రావు

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్: కేంద్ర మంత్రి బండి సంజయ్‌తోపాటు భాజపాపై రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు దుష్ప్రచారం చేస్తున్నాయని తెలంగాణ భాజపా అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. వ్యక్తిని, కుటుంబ సభ్యులను లక్ష్యంగా చేసుకొని తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆరోపించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. "బండి సంజయ్, భాజపాపై బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోంది. రూ.కోట్లు ఖర్చుపెట్టి రాష్ట్రమంతా పోస్టర్లు వేయించారు. బండి సంజయ్ తప్పు చేయలేదు. ఆయన కుటుంబ సభ్యులు తప్పు చేస్తే.. న్యాయపరంగా చర్యలుంటాయి. సంజయ్‌ను లక్ష్యంగా చేసుకొని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తప్పుడు ప్రచారం చేస్తున్నారు.బీఆర్ఎస్ హయాంలో మహిళలపై 67 శాతం క్రైమ్ రేటు పెరిగింది. జూబ్లీహిల్స్ బాలిక కేసులో కేసీఆర్, కేటీఆర్ రాజీనామా చేశారా?మద్యం కేసులో మహిళ జైలుకు వెళ్తే.. రాజీనామా చేశారా? ఓ మహిళా సర్పంచి తనను బీఆర్ఎస్ ఎమ్మెల్యే లైంగికంగా వేధిస్తున్నారని ఫిర్యాదు చేస్తే పార్టీ పరంగా ఏం చర్యలు తీసుకున్నారు? కేటీఆర్‌కు నైతిక విలువలు లేవు. మీ ఇంటి ఆడబిడ్డ తప్పు చేస్తే ఎందుకు రాజీనామా చేయలేదు? ప్రజా సమస్యలపై పోరాటం చేయడం చేతగాకపోతే రాజకీయాల నుంచి తప్పుకోవాలి. కాళేశ్వరం, ఈ-కారు రేస్ కేసులో కేసీఆర్, కేటీఆర్‌లను అరెస్టు చేయాలి. కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిశాయి కాబట్టే వారిని అరెస్టు చేయడం లేదు" అని రామచందర్‌రావు అన్నారు.

## మరింత పటిష్టంగా భారత్-నార్వే బంధం

మొదటిపేజీ తరువాయి
భారత్-నార్వే సంబంధాలను కొత్త స్థాయికి తీసుకెళ్లే దిశగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక ప్రకటన చేశారు. ఇరు దేశాల మధ్య గ్రీన్ స్ట్రాటజిక్ పార్ట్‌నర్‌షిప్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. అలాగే స్వచ్ఛ ఇంధనం, సముద్ర రంగం, ఆవిష్కరణలు, సాంకేతికతలలో సహకారాన్ని మరింత బలోపేతం చేయనున్నట్లు ప్రధాని తెలిపారు.పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్‌కు మద్దతుగా నిలిచినందుకు నార్వే ప్రభుత్వానికి మోదీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా రాజకీయ, ఆర్థిక అస్థిరత పెరుగుతున్న సమయంలో భారత్-యూరప్ భాగస్వామ్యం మరింత కీలకమైందని మోదీ పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం, అంతర్జాతీయ నిబంధనలు, శాంతి భద్రతల పరిరక్షణలో భారత్, యూరప్ కలిసి పనిచేస్తున్నాయని తెలిపారు. భారత్-ఈయూ మధ్య చారిత్రక ఒప్పందంతో భారత్, నార్వేకు అనేక ప్రయోజనాలున్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. భారత్-నార్వే మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం కుదిరిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇస్రో-నార్వే స్పేస్ ఏజెన్సీ మధ్య ఒప్పందం కుదిరిందని, పరిశోధనల కోసం నార్వే సహాయం తీసుకుంటామని పేర్కొన్నారు. నార్వే సంస్థలు భారతదేశంలో గ్రీన్ ఎనర్జీ, షిప్పింగ్, బ్లూ ఎకానమీ, డిజిటల్ టెక్నాలజీ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని మోదీ ఆహ్వానించారు. అలాగే ఆర్కిటిక్ పరిశోధనలు, అంతరిక్ష రంగం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సెమీకండక్టర్లు, డిజిటల్ ఇన్నోవేషన్ వంటి రంగాల్లో కూడా భారత్-నార్వే కలిసి పనిచేయనున్నట్లు తెలిపారు.

## ప్రమాదాల సమయంలో 'గోల్డెన్ అవర్'కీలకం

మొదటిపేజీ తరువాయి
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... వివిధ రాష్ట్రాలలో అమలు చేస్తున్న అత్యుత్తమ విధానాలకు అనుగుణంగా తెలంగాణలో విపత్తు నిర్వహణ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తామని మంత్రి వెల్లడించారు. ప్రకృతి విపత్తులు, అగ్నిప్రమాదాలను సమర్థవంతంగా ఎదుర్కొవడానికి ప్రపంచవ్యాప్తంగా అందుబాటులో ఉన్న అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని, అత్యాధునిక పరికరాలను పరిశీలించి, వాటి వివరాలతో కూడిన సమగ్ర నివేదికను, ప్రతిపాదనలను వెంటనే సమర్పించాలని అధికారులను ఆదేశించారు. నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ సహకారంతో నిర్వహిస్తున్న ఈ మాక్ డ్రిల్ ద్వారా లభించే అనుభవాలతో అధికారులు విపత్తుల సమయంలో మరింత బాధ్యతాయుతంగా, సమర్థవంతంగా సేవలు అందించాలని సూచించారు. వరదలు, అగ్నిప్రమాదాలు, పారిశ్రామిక ప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు వేగవంతమైన స్పందన, వివిధ శాఖల మధ్య సమన్వయం, ముందస్తు సన్నద్ధత ఎంతో కీలకమని ఆయన అన్నారు. ÷-రకృతి విపత్తులు సంభవించినప్పుడు మొదటి గంట ఎంతో కీలకమైనదని, దానిని 'గో÷-డలెన్ అవర్'గా పరిగణించాలని పేర్కొన్నారు. ఆ సమయంలో సిబ్బంది అంతా పూర్తి సమన్వయంతో పనిచేస్తూ, అందుబాటులో ఉన్న అత్యాధునిక ఎక్విప్‌మెంట్‌ను సరిగ్గా వినియోగించి ప్రజలకు తక్షణ సేవలు అందించాలన్నారు. అగ్నిప్రమాదాలు, వరదల సమయంలో అన్ని వ్యవస్థలు సకాలంలో స్పందించి ఆస్తి, ప్రాణ నష్టాలను కనిష్ట స్థాయికి తగ్గించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రమాదం జరిగిందనే కాల్ రాగానే, ఏమాత్రం ఆలస్యం చేయకుండా సరైన సమయంలో, సరైన ప్రాంతానికి చేరుకుని బాధిత ప్రజలకు సకాలంలో వైద్య, రక్షణ సేవలు అందించడం అధికారుల బాధ్యత అని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.
వరదలు, అగ్నిప్రమాదాలు, ఆకస్మిక ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, వేగంగా సహాయక చర్యలు చేపట్టడం, అత్యవసర సేవలను సమన్వయం చేయడం కోసం ఇటువంటి మాక్ డ్రిల్‌లు ఎంతో ఉపయోగపడతాయని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గత చరిత్రను గుర్తుచేశారు. 1908లో సంభవించిన హైదరాబాద్ మహావరదలను, ఇటీవలి కాలంలో వచ్చిన గోదావరి?కృష్ణా నదుల వరదలను ప్రస్తావిస్తూ... విపత్తుల విషయంలో అప్రమత్తత లేకపోతే ఎంతటి ఘోర నష్టం జరుగుతుందో చరిత్ర చెబుతోందన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు సాంకేతిక పరిజ్ఞానం, అత్యాధునిక పరికరాలు, శిక్షణ పొందిన రెస్క్యూ బృందాలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా సిద్ధంగా ఉండాలని సూచించారు. అడవుల్లో సంభవించే అగ్నిప్రమాదాలు పచ్చదనాన్ని నాశనం చేస్తుంటే, పట్టణ ప్రాంతాల్లో పెరుగుతున్న అగ్నిప్రమాదాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అంతర్జాతీయంగా విపత్తుల సమయంలో చేపట్టిన రక్షణ చర్యలను అధ్యయనం చేస్తూ తెలంగాణలో అత్యుత్తమ విపత్తు నిర్వహణ వ్యవస్థను రూపొందిస్తున్నామని స్పష్టం చేశారు. మాక్ డ్రిల్‌లో భాగంగా గాలితో నింపే లైఫ్ బోట్లు, నీటిలో చిక్కుకున్న వారిని రక్షించే అత్యాధునిక సాంకేతిక పద్ధతులు, అత్యవసర తరలింపు చర్యలు, సమన్వయంతో కూడిన రెస్క్యూ ఆపరేషన్‌లను ప్రత్యేక బృందాలు ప్రత్యక్షంగా ప్రదర్శించి చూపించాయి. అనంతరం మంత్రి నెక్లెస్ రోడ్ బోటింగ్ క్లబ్‌ను సందర్శించి అక్కడి రెస్క్యూ కార్యకలాపాలను స్వయంగా పరిశీలించారు. తెలంగాణ రాష్ట్రంలో ఇంత విస్తృత స్థాయిలో మాక్ ఎక్సర్‌సైజ్‌లు నిర్వహించడం అభినందనీయమని పేర్కొంటూ ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, విపత్తు నిర్వహణ శాఖ ,జిల్లా అధికారులను మంత్రి అభినందించారు. ఈ భారీ మాక్ డ్రిల్ కార్యక్రమంలో విపత్తు నిర్వహణ శాఖ కార్యదర్శి దాసరి హరిచందన, తెలంగాణ రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక శాఖ డీజీ విక్రమ్ సింగ్ మాన్, హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్, ఎన్‌డీఎంఏ లీడ్ కన్సల్టెంట్ మేజర్ జనరల్ (రిటైర్డ్) సుధీర్ బెల్ పాల్గొన్నారు. వీరితో పాటు పోలీస్,్గ ÷ర్, ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ , రెవెన్యూ, వైద్య ఆరోగ్య, జీహెచ్ఎంసీ , హైడ్రా, పరిశ్రమలు, రవాణా, పశు సంవర్ధక, వెటర్నరీ తదితర శాఖల అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని మాక్ డ్రిల్‌ను విజయవంతం చేశారు.

## ఈపీసెట్ 2026 లో ఎంజేపి విద్యార్థుల హవా

మొదటిపేజీ తరువాయి
వీరిలో ఐదువేల లోపు ర్యాంక్ 46మంది విద్యార్థులు, పదివేల లోపు ర్యాంక్ 178 మంది విద్యార్థులు సాధించారు. అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో హర్షిణి (516వ ర్యాంక్), కల్పిత (1315 ర్యాంక్), కె. శ్రవణ్ కుమార్ (1377 ర్యాంక్), టి. నవ్య(1692 ర్యాంక్) అత్యుత్తమ ర్యాంక్ సాధించగా, ఇంజనీరింగ్ విభాగంలో బి. అనిరుధ్ (3513 ర్యాంక్ ), జి. వినోద్ కుమార్ (3568 ర్యాంక్ ), ఎన్. రుషిక్ వర్మ (4433 ర్యాంక్) సాధించారు. అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో మొత్తం 1626 మంది ఎంజెపి విద్యార్థులు క్వాలి÷ కాగా వీరిలో ఐదు వేల లోపు ర్యాంక్ సాధించిన వారు 43 మంది విద్యార్థులు, పదివేల లోపు ర్యాంక్ సాధించిన వారు 122 మంది విద్యార్థులు ఉన్నారు. 20000 లోపు ర్యాంక్ 247 మంది విద్యార్థులు, 40000 లోపు ర్యాంక్ 703 మంది విద్యార్థులు సాధించారు. ఇంజనీరింగ్ విభాగంలో 2155 మంది విద్యార్థులు క్వాలి÷ కాగా వారిలో 5000 లోపు ర్యాంక్ ముగ్గురు విద్యార్థులు, 10000 లోపు ర్యాంక్ 56 మంది విద్యార్థులు, 20000 లోపు ర్యాంక్ 167 మంది విద్యార్థులు, 40000 లోపు ర్యాంక్ 412 మంది విద్యార్థులు సాధించారు. ఉన్నత విద్యా కోర్సుల్లో చేరేందుకు అరజత సాధించిన విద్యార్థులను, బోధన సిబ్బందిని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారు, ముఖ్య కార్యదర్శి బాల మాయా దేవి గారు, ఎం జె పి కార్యదర్శి బడుగు సైదులు గారు అభినందించారు. ఈ ఫలితాలు బీసీ గురుకుల విద్యాసంస్థల్లో అందిస్తున్న నాణ్యమైన విద్య, ప్రత్యేక శిక్షణ, క్రమశిక్షణకు నిదర్శనంగా నిలుస్తున్నాయని వారు కొనియాడారు. ప్రభుత్వం గురుకుల విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి ప్రత్యేక దృష్టి సారించిందని, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మౌలిక వసతులు మెరుగు పరిచామని, ప్రత్యేక ఆన్ లైన్ కోచింగ్

## అమెరికా మినహాయింపులు లేకున్నా.

మొదటిపేజీ తరువాయి
దేశీయ ఇంధన అవసరాలు, ప్రయోజనాలకు అనుగుణంగానే ముడి చమురు దిగుమతులు ఉంటాయని కేంద్ర ప్రభుత్వం పునరుద్ఘాటించింది. అమెరికా ఆంక్షల సడలింపు ఉన్నా, లేకపోయినా రష్యా నుంచి చమురు కొనుగోళ్లు కొనసాగుతాయని స్పష్టం చేసింది. రష్యా పెట్రోలియం ఉత్పత్తులపై అమెరికా ఆంక్షల మినహాయింపు గడువు ముగిసిన నేపథ్యంలో కేంద్రం దీనిపై తాజాగా స్పందించింది.
"రష్యా చమురుపై అమెరికా ఆంక్షలు అమల్లో ఉన్నప్పుడు కూడా భారత్ అక్కడి నుంచి కొనుగోలు చేసింది. ఆంక్షలను సడలించినప్పుడూ మాస్కో నుంచి చమురు దిగమతి చేసుకున్నాం. ఇప్పుడు కూడా ఆ కొనుగోళ్లు కొనసాగుతాయి. చమురు ఏ దేశం నుంచి కొనాలనేది పూర్తిగా మన వాణిజ్య ప్రయోజనాలపైనే ఆధారపడి ఉంటుంది. అందువల్ల అమెరికా ఆంక్షల సడలింపు ఉన్నా.. లేకపోయినా మనకు ఇంధన సరఫరాపై ఎలాంటి ప్రభావం పడదు" అని కేంద్ర పెట్రోలియం మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సుజాత శర్మ సోమవారం వెల్లడించారు. అలాగే, దేశంలో ముడిచమురు కొరత లేదని ఆమె స్పష్టం చేశారు.
ఇరాన్ తో తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగిన వేళ.. రష్యా నుంచి చమురు కొనుగోలు చేసేందుకు భారత్ సహా ప్రపంచ దేశాలకు అనుమతిస్తూ అమెరికా ఆంక్షలు సడలించిన సంగతి తెలిసిందే. అయితే, ఇప్పటికే సముద్రంలో ఉన్న రష్యా చమురు నౌకల నుంచి మాత్రమే ఈ కొనుగోళ్లు జరపాలని గతంలో వెల్లడించింది. ఆ గడువు మే 17తో ముగిసిన నేపథ్యంలో.. దేశంలో చమురు కొరతపై మరోసారి ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో కేంద్రం తాజాగా స్పష్టతనిచ్చింది. మే నెలలో ఇప్పటివరకు రష్యా నుంచి భారత్ సగటున రోజుకు 23 లక్షల బ్యారెళ్ల చమురును దిగుమతి చేసుకున్నట్లు కెప్లెర్ డేటా పేర్కొంది.

## న్యూక్లియర్ ఆర్థిక వ్యవస్థలో నమ్మకమైన భాగస్వామిగా ఏపీ: మంత్రి నారా లోకేశ్

మొదటిపేజీ తరువాయి
భారత్‌లో ఇంజినీరింగ్ ప్రతిభ, తయారీ రంగంలో విస్తృతి, ఖర్చు విషయంలో పోటీతత్వం ఉన్నాయని మంత్రి లోకేశ్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలు పారిశ్రామిక ఇన్‌ఫ్రా, పోర్ట్స్, లాజిస్టిక్స్ కనెక్టివిటీ అమలు సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయని చెప్పారు. ముఖ్యంగా ఏపీకి ఎన్నో అదనపు ప్రయోజనాలు ఉన్నాయని మంత్రి వివరించారు. ఏపీలో సువిశాలమైన తీరప్రాంతం, శక్తిమంతమైన పోర్ట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, విస్తృతమైన పారిశ్రామిక కారిడార్లు, ప్రతిష్ఠాత్మక పవర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉందన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను అమలు చేస్తున్నామని చెప్పారు. కొత్త పారిశ్రామిక కారిడార్లను నిర్మిస్తున్నామని.. ఎలక్ట్రానిక్స్ తయారీ సామర్థ్యాన్ని పెంచుకుంటున్నామని తెలిపారు.
వివిధ రకాల రెన్యువబుల్ ఎనర్జీ సాధనకు ఆ రంగంలో పెద్దఎత్తున పెట్టుబడులు పెడుతున్నామని లోకేశ్ తెలిపారు. విశాఖను ఏఐ, డేటా సెంటర్ హబ్‌గా అభివృద్ధి చేస్తున్నామని.. 6 గిగావాట్ల సామర్థ్యం గల డేటా సెంటర్లు పోర్టు సిటీలో రాబోతున్నాయని వివరించారు. డేటా సెంటర్ల చుట్టూ తయారీ ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేస్తామన్నారు. ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీలో రెన్యూవబుల్స్, స్టోరేజ్, గ్రీన్ హైడ్రోజన్, ట్రాన్స్ మిషన్ ఇన్‌ఫ్రా, మ్యానుఫ్యాక్చరింగ్ ఎకోసిస్టమ్, గ్రిడ్ ఆధునికీకరణ రంగాల్లో సుమారుగా రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులను లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు.

## పేర్ని నానీ.. ఏది పడితే అది మాట్లాడితే ప్రజలు నమ్మరు: కొనకళ్ల


మొదటిపేజీ తరువాయి
ఫేజ్-2లో జగన్ 100 బస్సులు ఎవరి జేబులోని డబ్బులు తీసి కొన్నారో పేర్ని నాని చెప్పాలి. ఆ బస్సుల్లో ఆర్టీసీ డ్రైవర్లకు శిక్షణ ఇచ్చి మరీ నడిపామని ఆయన పచ్చి అబద్ధాలు చెప్పడం సిగ్గుచేటు. ఏది పడితే అది మాట్లాడేస్తే ప్రజలు నమ్మరు. వైకాపా హయాంలో ఆర్టీసీని విచ్ఛిన్నం చేస్తే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆర్థికంగా బలోపేతం చేస్తున్నాం. రాష్ట్రానికి 750 ఎలక్ట్రిక్ బస్సుల కొనుగోలుకు కేంద్రం టెండర్లు పిలిచింది. ఆర్టీసీ అభివృద్ధికి, కార్మికుల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోంది" అని కొనకళ్ల నారాయణ వివరించారు.

## విశాఖ కేజీహెచ్‌లో సీఓసీ హిమోగ్లోబినోపతీస్ సెంటర్ ప్రారంభం

మొదటిపేజీ తరువాయి
సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి నివారణ మిషన్ 2047లో భాగంగా కేంద్ర ప్రభుత్వ సహకారంతో రూ.3.77 కోట్ల వ్యయంతో వైద్య కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు మంత్రి వెల్లడించారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న హోం మంత్రి అనిత

మొదటిపేజీ తరువాయి
తిరుమల: ఏపీ హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తున్న సీఎం చంద్రబాబుకు శక్తి ఇవ్వాలని ప్రార్థించినట్లు చెప్పారు. "రాష్ట్రాభివృద్ధి, సంక్షేమానికి తోడ్పడుతున్న మోదీ, పవన్‌కు కృతజ్ఞతలు. తిరుమలకు వచ్చే భక్తుల భద్రతే ధ్యేయంగా పోలీసు శాఖ చర్యలు చేపడుతోంది" అని అనిత తెలిపారు.



అనంతరం తిరుపతిలోని సబ్ జైలును ఆమె పరిశీలించారు. గంజాయి సరఫరా, వాడకాన్ని ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. వీటి వెనుక ఎవరున్నా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కారాగారంలో వసతులు, ఖైదీల భద్రతపై ఆరా తీశారు. నూతన జిల్లా జైలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని.. ఇందుకోసం స్థల పరిశీలన చేస్తున్నామన్నారు. జైళ్ల శాఖలో ప్రక్షాళన చేపట్టామని, ఖైదీల్లో పరివర్తన కోసం సిబ్బంది కృషి చేస్తున్నారని వెల్లడించారు.

ప్రజా దివాస్ తెలుగు దినపత్రిక
మంగళవారం 19-05-2026

# ఆరోగ్యం.. ఫిట్నెస్ పై అవగాహన కల్పించేందుకు 2కే రన్

**- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**- ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా యువజన క్రీడా వారోత్సవాల కింద రాజన్న సిరిసిల్ల జిల్లాకేంద్రంలో 2కే రన్**
**- హాజరైన ఎస్పీ మహేష్ బి గితే**

రాజన్న సిరిసిల్ల, మే -18 ప్రజా దివాస్
విద్యార్థులు, యువతలో ఆరోగ్యం.. ఫిట్నెస్ పై అవగాహన కల్పించేందుకు ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక లో భాగంగా యువజన క్రీడా వారోత్సవాల్లో 2కే రన్ నిర్వహించామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 18వ తేదీ నుంచి ఈ నెల 23వ తేదీ వరకు నిర్వహించనున్న యువజన క్రీడా వారోత్సవాల సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం నుంచి బతుకమ్మ ఘాట్ వరకు 2కే రన్ జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించగా, ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే హాజరయ్యారు. జెండా ఊపి 2 కే రన్ ప్రారంభించి.. అంబేద్కర్ విగ్రహం నుంచి బతుకమ్మ ఘాట్ వరకు పాల్గొన్నారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి మార్చి 6వ తేదీన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. ఇందులో భాగంగా జూన్ 12వ తేదీ వరకు 10 శాఖల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు, చెత్తాచెదారం తొలగింపు పనులు చేయించామని వివరించారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాల సందర్భంగా రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు, ఆరోగ్య అవగాహన సదస్సులు చేపట్టామని వెల్లడించారు. ఆరు రకాల ప్రత్యేక వైద్య నిపుణులతో రోగ నిర్ధారణ పరీక్షలు, సేవలు అందించామని తెలిపారు. పోలీస్, రవాణా శాఖ ఆధ్వర్యంలో అరైవ్.. అలైవ్ లో భాగంగా ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతా చర్యలపై అవగాహన కల్పించామని డ్రైవర్లకు వైద్య పరీక్షలు, కంటి పరీక్షలు చేయించామని పేర్కొన్నారు. చైల్డ్ సేఫ్టీ వీక్ కింద మూడేండ్ల వయసు, అలాగే ఆరేండ్లలోపు పిల్లలు తమ సమీపంలోని అంగన్వాడీ కేంద్రంలో నమోదు కావాలని, పోషకాహారం సద్వినియోగం చేసుకోవాలని, డ్రగ్స్ తో కలిగే నష్టాలపై అవగాహన కల్పించామని గుర్తు చేశారు. ఈ నెల 19 వ తేదీన జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కెరీర్ ఁ నైపుణ్యాభివృద్ధి నిర్వహించి, ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి, కెరీర్ మార్గదర్శకత్వంపై యువతకు అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 21వ తేదీన సిరిసిల్లలోని మినీ స్టేడియంలో క్రీడా దినోత్సవంలో భాగంగా కబడ్డీ, వాలీబాల్, కరాటే, షటిల్ బ్యాడ్మింటన్




వంటి పోటీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ నెల 22వ జిల్లా స్థాయి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సభ నిర్వహించనున్నట్లు తెలిపారు.అదే రోజు ఉదయం వేములవాడ పరిధిలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయం, హరిత హోటల్ సమీపంలోని పరిసరాలలో స్వచ్ఛ తెలంగాణ కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. అదే రోజు సాయంత్రం సిరిసిల్ల కొత్త చెరువు వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 23వ తేదీన సిరిసిల్ల బైపాస్ రోడ్డులోని కె కన్వెన్షన్ హాల్లో ఉదయం 9 గంటల నుంచి ఉద్యోగ సాధన పేరుతో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో నిర్వహించే ప్రతి కార్యక్రమంలో యువత, కిశోర బాల బాలికలు అధిక సంఖ్యలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప రెడ్డి, డీవైఎస్ఓ రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి పదవి నుంచి బండి సంజయ్‌ను బర్తరఫ్ చేయాలి

**- వేములవాడ తెలంగాణ చౌక్‌లో బిఆర్ఎస్ భారీ ధర్నా**
**- కాంగ్రెస్, బీజేపీలు కలిసి నిందితుడిని కాపాడుతున్నాయి..**
**- మైనర్ బాలికకు న్యాయం జరిగే వరకు పోరాడుతాం: బిఆర్ఎస్ శ్రేణులు**

వేములవాడ/ప్రజాదివాస్ మే 18
మైనర్ బాలికపై అత్యాచారానికి ఒడిగట్టిన బండి సాయి భగీరథ్‌కు కఠిన శిక్ష పడాలని, ఈ కేసును పక్కదారి పట్టించకుండా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వెంటనే తన మంత్రి, ఎంపీ పదవులకు రాజీనామా చేయాలని బిఆర్ఎస్ శ్రేణులు డిమాండ్ చేశాయి. బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు ఆదేశాలతో వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్ వద్ద బిఆర్ఎస్ పట్టణ, అర్బన్, రూరల్, కోనరావుపేట మండలాల పార్టీ శ్రేణులు భారీ ధర్నా నిర్వహించాయి. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించి, బండి సంజయ్‌కు వ్యతిరేకంగా ప్లకార్డులు






ప్రదర్శిస్తూ పెద్ద పెట్టున నిరసన నినాదాలు చేశారు.
ఈ నిరసన కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కొడుకైన బండి సాయి భగీరథ్ ఒక మైనర్ బాలికపై అత్యాచారం చేసి, చట్టం నుండి తప్పించుకోవడానికి ఎనిమిది రోజుల పాటు పరారీలో ఉండి చివరకు లొంగిపోయాడని మండిపడ్డారు. నిందితుడికి చట్టప్రకారం కఠిన శిక్ష పడాలంటే, కేంద్ర ప్రభుత్వం వెంటనే బండి సంజయ్‌ను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన 'బేటీ బచావో - బేటీ పడావో' నినాదాన్ని కాపాడాల్సిన బాధ్యత కేంద్ర మంత్రిగా బండి సంజయ్‌కు లేదా అని వారు ప్రశ్నించారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు లోపాయికారీగా కలిసి పనిచేస్తున్నాయని, బండి సంజయ్ కొడుకు కేసు విషయంలో వారి అనుబంధం తేటతెల్లమైందని నాయకులు విమర్శించారు. కాంగ్రెస్, బీజేపీలు కలిసి నిందితుడిని కాపాడాలని చూస్తున్నాయని, బాధితురాలైన మైనర్ బాలికకు తగిన న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. వెంటనే బండి సంజయ్ తన పదవుల నుంచి తప్పుకోవాలని, లేనిపక్షంలో నిరసనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ భారీ నిరసన కార్యక్రమంలో వేములవాడ పట్టణ సీనియర్ నాయకులు రామతీర్థపు రాజు, అర్బన్ మండల సెస్ డైరెక్టర్ హరిచరణ్ రావు, ప్యాక్స్ చైర్మన్ రామ్మోహన్ రావు, రూరల్ మండల అధ్యక్షులు గోసుకుల రవి, నాయకులు మ్యాకల రవి, కోనరావుపేట మండల అధ్యక్షులు మల్యాల దేవయ్యలతో పాటు వివిధ మండలాల సర్పంచులు, మాజీ కౌన్సిలర్లు, పార్టీ సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# 20 లక్షల అప్పు కోసం కన్నబిడ్డను అమ్మేసిన తండ్రి, సవతి తల్లి.. 45 ఏళ్ల ఓ పార్టీ నేతతో బలవంతంగా పెండ్లి

**- జనగామ జిల్లా బచ్చన్నపేటలో దారుణం**
**- మహిళా కమిషన్ను ఆశ్రయించిన యువతి న్యాయం చేయాలని వేడుకోలు**

జనగామ జిల్లా/ప్రజాదివాస్ మే 18
అప్పు తీర్చేందుకు కన్యాశుల్కాన్ని తలపించే విధంగా ఓ తండ్రి, సవతి తల్లి 18 ఏండ్ల బిడ్డను 45 ఏండ్ల వ్యక్తికి ఇచ్చి పెండ్లి చేశారు. ఈ అమానుష ఘటన జనగామ జిల్లా బచ్చన్నపేటలో చోటుచేసుకుంది. బాధిత యువతి తెలిపిన వివరాల ప్రకారం.. జనగామ జిల్లా బచ్చన్నపేటకు చెందిన రాకేశ్ గౌడ్ కొన్నేళ్ల కింద ఓ ఎస్టీ మహిళను పెండ్లి చేసుకున్నాడు. వారికి ప్రస్తుతం 18 ఏండ్ల కూతురు ఉంది. కొంతకాలం క్రితమే ఆ ఎస్టీ మహిళను వదిలించుకున్న రాకేశ్.. తన సామాజికవర్గానికి చెందిన మరో మహిళను పెండ్లి చేసుకున్నాడు. అయితే.. రాకేశ్, సవతి తల్లి కలిసి తమకు ఉన్న




రూ.20 లక్షల అప్పు తీర్చేందుకు స్థానికంగా ఉన్న ఆవుల ప్రశాంత్ రెడ్డి అనే ఓ పార్టీ లీడర్కు తమ బిడ్డను ఇచ్చి బలవంతంగా పెండ్లి చేశారు. తనకు రెండు లక్షల అప్పు కావాలని ప్రశాంత్ రెడ్డి వద్దకు రాకేశ్ గౌడ్ వెళ్లగా.. "నీకు ఉన్న అప్పు అంతా నేను తీరుస్తా. నాకు నీ బిడ్డని ఇచ్చి పెండ్లి చేయాలి" అని చెప్పడంతో రాకేశ్ గౌడ్ అందుకు ఒప్పుకున్నాడు. రాకేశ్ గౌడ్, సవతి తల్లి ఇద్దరు కలిసి.. ఆ పెళ్లి చేసుకోకపోతే విషం ఇచ్చి చంపేస్తామని యువతిని బెదిరించారు.ఈనెల 8న స్థానికంగా ఉన్న ఓ గుడిలో ప్రశాంత్ రెడ్డికి, ఆ యువతికి బలవంతంగా పెండ్లి చేసి ప్రశాంత్ రెడ్డి ఇంటికి పంపించారు. పెండ్లి ఇష్టం లేకపోవడంతో తన స్నేహితుల సహాయంతో తప్పించుకున్న బాధిత యువతి..శనివారం హైదరాబాద్లోని మహిళా కమిషన్ను ఆశ్రయించింది. ఆదివారం రంగారెడ్డి జిల్లా కోర్టు వద్దకు చేరుకొని తనకు జరిగిన అన్యాయాన్ని మీడియాకు వివరించింది. తనకు మహిళా కమిషన్, రాష్ట్ర ప్రభుత్వం రక్షణ కల్పించి న్యాయం చేయాలని కోరింది. ఇప్పటికే రాష్ట్ర డీజీపీ, జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశామని ఆ యువతి తరపు న్యాయవాది గ్యార సతీష్ తెలిపారు. ప్రశాంత్ రెడ్డి నుంచి తప్పించుకొనేందుకు సహకరించిన ఆ యువతి స్నేహితులపై స్థానిక పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయించారని ఆయన చెప్పారు.
2

# ధాన్యానికి అనుగుణంగా లారీల సంఖ్య పెంచాలి

**- రైస్ మిల్లులు, గోదాముల్లో అన్ లోడింగ్ వేగంగా చేయాలి**
**- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**- ధాన్యం కొనుగోలు ప్రక్రియపై అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్**



రాజన్న సిరిసిల్ల, మే -18 ప్రజా దివాస్
కొనుగోలు కేంద్రాల్లో ధాన్యానికి అనుగుణంగా లారీల సంఖ్య పెంచాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతం, వాహనాల ద్వారా ధాన్యం తరలింపు, హమాలీల సంఖ్య పెంపు, అన్ లోడింగ్ చేయడం, రైతులకు ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలు, తదితర అంశాలపై సోమవారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి పౌర సరఫరాల, సహకార శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, రవాణా, మెప్మా అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ప్రతి రోజు ఉదయం 08.00 గంటలకు జిల్లా కలెక్టర్ అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహిస్తున్నారు.జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం తూకం వేయడం, తూకం వేసిన ధాన్యాన్ని మిల్లులకు, గోదాములకు తరలించడంపై అధికారులు దృష్టి సారించి, క్షేత్ర స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని, కొనుగోళ్ళ ప్రక్రియ సజావుగా పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల నుంచి తూకం వేసిన ధాన్యం బస్తాలను తరలించేందుకు సరిపడా వాహనాలు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో డిమాండ్ కు అనుగుణంగా వాహనాలు సమకూర్చాలని సూచించారు. రైస్ మిల్లులు, అపరల్ పార్క్ లో ధాన్యం అన్ లోడింగ్ చేయడం కోసం హమాలీల కొరత లేకుండా చూడాలని, డిమాండ్ కు అనుగుణంగా పెంచి, ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షణ చేయాలని స్పష్టం చేశారు. హమాలీలకు భోజనం, వైద్య సేవలు అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలు, మిల్లుల వద్ద కేటాయించిన రెవెన్యూ, ఇతర శాఖల సిబ్బంది సమన్వయం చేసుకుని విధులు నిర్వర్తించాలని, క్షేత్ర స్థాయిలో ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# దివ్యాంగుల ఇబ్బందులపై జిల్లా కలెక్టర్ సత్వర స్పందన

**ఇద్దరికి తక్షణమే బ్యాటరీ ఆపరేటెడ్ ట్రై సైకిళ్లు అందజేత**

**కృతజ్ఞతలు తెలియజేసిన దివ్యాంగులు**



కొనరావుపేట మండలం/ప్రజాదివాస్ మే 18
ఇద్దరు దివ్యాంగుల ఇబ్బందులను చూసి చలించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సత్వరం స్పందించారు. వారి సమస్యకు పరిష్కారం చూపారు. కోనరావుపేట మండలం సుద్దాల గ్రామానికి చెందిన ఉప్పుల శ్రీనివాస్, ముస్తాబాద్ మండలం గూడెం కొమిరే పరశురాములు అనే దివ్యాంగులు సోమవారం ఐడీఓసీకి పని నిమిత్తం వచ్చారు. వారిని చూసిన జిల్లా కలెక్టర్ ఎక్కడి నుంచి వచ్చారు? ఏ సమస్యపై వచ్చారో అడిగి తెలుసుకున్నారు.తాము పనులపై బయటికి వెళ్లేందుకు, పనులు చేసుకునేందుకు ఇబ్బంది పడుతున్నారని గుర్తించి తక్షణమే స్పందించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ వారికి బ్యాటరీ ఆపరేటెడ్ ట్రై సైకిళ్లు అందజేయాలని జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజంను ఆదేశించారు. వారి ఇద్దరికి వెంటనే బ్యాటరీ ఆపరేటెడ్ ట్రై సైకిళ్లు, హెల్మెట్ జిల్లా కలెక్టర్ అందజేశారు. తమ సమస్య, ఇబ్బందులను అర్థం చేసుకొని మానవతా దృక్పథంతో బ్యాటరీ ఆపరేటెడ్ ట్రై సైకిళ్లు అందజేసిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ కు దివ్యాంగులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## వడ్ల కొనుగోలు సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేసిన మండల ఎంపీడీవో

**- మండల అభివృద్ధి అధికారి అనుముల రాజేందర్**



పజా దివాస్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని నర్మల గంభీరావుపేట గ్రామంలోని నాయకమ్మ గుడి వద్ద గల వడ్ల సెంటర్ ను ఈరోజు మండల అభివృద్ధి అధికారి ( ఎంపీడీవో ) ఎనుముల రాజేందర్ ఉదయం వేళనే ఆకస్మిక తనిఖీ చేపట్టారు ఈ సందర్భంగా సెంటర్ కొనుగోలు నిర్వాహకురాలు సి ఏ గోపగారి సంతోష మరియు సెంటర్ ఇంచార్జ్ బచ్చుల శ్యామల మరియు అక్కడున్న ధాన్యం రాశుల రైతులతో మాట్లాడారు సెంటర్లో జరుగుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా రైతులు సెంటర్ నిర్వాహకులు గన్ని బ్యాగుల కొరత వల్ల క్వాంటలు కావడం లేదని కాబట్టి నాయకమ్మ సెంటర్ కు దాదాపు 12 వేల గన్ని బ్యాగులు తెప్పిస్తే వారం రోజుల్లో ఒక్క వడ్ల గింజ మిగలకుండా మొత్తం సెంటర్ క్లోజ్ చేయొచ్చని తెలపడం జరిగింది. వెంటనే స్పందించిన ఎంపీడీవో రాజేందర్ గారు సివిల్ సప్లైపిడి గారితో మాట్లాడి గన్ని బ్యాగులను తెప్పించే విధంగా ఏర్పాటు చేశారు రైతుల సమస్యలను గుర్తించి అక్కడికక్కడే పరిష్కారం చేసిన మండల పరిషత్ అభివృద్ధి అధికారి గారికి రైతులు రైతు సంఘాల నాయకులు మల్యాల రాజు వీర్ సింగిల్ విండో డైరెక్టర్ పల్లె బాలయ్య గంటా శ్రీనివాస్ గంట రమేష్ గంధ్యడపు రాజు గంధ్యడపు రమేష్ గంజాడపు రాజేశం దండు శ్రీకాంత్ వీరబోయిన లక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు....

## మున్నూరుకాపు కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ గా ఎన్నికైన బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి ఘన స్వాగతం

పజా దివాస్



గన్నేరువరం మండలం మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు బొడ్డు సునీల్ ఆధ్వర్యంలో నూతనంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి నియమించిన మున్నూరుకాపు కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ గా ఎన్నికైన బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి గారు తొలిసారిగా కరీంనగర్ వస్తున్న సందర్భంగా గన్నేరువరం మండలంలోని గుండ్లపల్లి ఎక్స్ రోడ్డు వద్ద మున్నూరు కాపు సంఘం మండల నాయకులు మరియు సంఘ సభ్యులు కలిసి బొమ్మ శ్రీరామ్ కు గజమాలతో సత్కరించి శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గన్నేరువరం మండల సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు కటకం తిరుపతి,మానకొండూరు నియోజకవర్గం అధ్యక్షుడు గంప వెంకన్న గొంటి సంతోష్, చీమలకుంటపల్లి సర్పంచ్ ప్రకాష్, గోపాల్పూర్ సర్పంచ్ కవిత సంతోష్, పురం శెట్టి బాలయ్య, గొల్లపల్లి రవి, బొడ్డు భూపతి, మున్నూరు కాపు యువజన సంఘం మానకొండూరు నియోజకవర్గం అధ్యక్షుడు పుల్లెల నరేందర్, గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డు బాలయ్య, నరసింహులు, వీరయ్య, మల్లేశం,మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు

## మార్కెట్ షెడ్డు నిర్మాణానికి ముగ్గు పోసిన సర్పంచ్

**- సర్పంచ్ మల్లు గారి పద్మ ఆధ్వర్యంలో**

పజా దివాస్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో సోమవారం మేజర్ గ్రామపంచాయతీ పాత గ్రామపంచాయతీ వద్ద ఖాళీ స్థలంలో నూతన మార్కెట్ యాడ్ కొరకై గ్రామ సర్పంచ్ మల్లు గారి పద్మ. ముగ్గు పోయడం జరిగింది. ఈ నిర్మాణానికి గాను ఉపాధి నిధుల నుండి 10 లక్షలు గ్రామపంచాయతీ నిధుల నుండి ఐదు లక్షలు మొత్తము 15 లక్షలు మార్కెట్ యార్డ్ నిర్మాణానికి ఈరోజు ముగ్గు పోయడం జరిగింది. సర్పంచ్ మాట్లాడుతూ. ఇప్పుడు కూడా. కూరగాయలు అమ్మే రైతులు మరియు కొనేవారు ఎండకు ఎండుతూ వానకు నానుతూ. కూరగాయలు అమ్మే రైతులకు ఎంతో అవస్థ పడ్డారని వారి బాధ చూడలేక ఈ నిర్మాణం జరుగుతుందని సర్పంచ్ అన్నారు. కూరగాయలు అమ్మే రైతులు ఎన్నో ఏండ్ల కాల నెరవేరుతుందని ఇకనైనా షెడ్డు నిర్మాణం అవుతుందని ఆనందం వ్యక్తం చేశారు

# రుద్రవరంలో వడదెబ్బతో మత్స్యకారుడు హన్మాండ్లు మృతి, అనాథలైన ఇద్దరు కుమార్తెలు!

**- మండుటెండల్లో మత్స్యకారుల బతుకు పోరాటం.. వడదెబ్బకు బలియైన తండ్రి శవాన్ని పట్టుకుని ఆడపిల్లల రోదనలు!**

**- ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్న గ్రామ సర్పంచ్ ఊరాడ్డి సునీత రాజిరెడ్డి**

వేములవాడ/ప్రజాదివాస్ మే 18

ఆకాశం నుంచి నిప్పులు కురుస్తున్నాయి. భూదేవి అగ్నిగుండంలా మారుతోంది. ఈ చండప్రచండమైన ఎండల్లో సామాన్యుడు ఇల్లు దాటాలంటేనే జంకుతున్నాడు. కానీ, ఆకలి కేకలు వినబడుతుంటే.. ఆ కడుపు నింపుకోవడానికి ఆ మత్స్యకారుడు మండుటెండను సైతం లెక్కచేయలేదు. ఆ శ్రమజీవి నమ్ముకున్న వలే అతనికి మృత్యుపాశమైంది. చేపల వేటకు వెళ్లిన ఓ మత్స్యకారుడు వడదెబ్బకు గురై చెరువు గట్టునే ప్రాణాలు విడిచిన విషాద సంఘటన వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఈ విషాద గాథ ఇలా ఉంది. రుద్రవరం గ్రామానికి చెందిన తునికి హన్మాండ్లు (45) వృత్తిరీత్యా మత్స్యకారుడు. ప్రతిరోజూ లాగే గ్రామంలోని స్థానిక చెరువులో చేపల వేటకు వెళ్లాడు. ఉదయం నుంచి ఎండ తీవ్రత విపరీతంగా ఉన్నప్పటికీ, కుటుంబ పోషణే ధ్యేయంగా అతను నీటిలోకి దిగాడు. ఒకవైపు పైనుంచి సూర్యుడు మంటలు పుట్టిస్తుంటే, మరోవైపు చెరువు నీరు సైతం వేడెక్కి ఆవిర్లు కక్కుతోంది. ఈ క్రమంలో చేపల వేట సాగిస్తుండగా హన్మాండ్లు తీవ్రమైన వడదెబ్బకు గురయ్యాడు. ఒక్కసారిగా శరీరం సహకరించకపోవడంతో ఒడ్డుకు వచ్చేలోపే స్పృహతప్పి పడిపోయాడు. దురదృష్టవశాత్తు అక్కడికక్కడే అతను కన్నుమూశాడు. కాసేపటి తర్వాత గమనించిన తోటి మత్స్యకారులు హన్మాండ్లు మృతదేహాన్ని చూసి కన్నీరుమున్నీరయ్యారు.హన్మాండ్లు మరణంతో అతని కుటుంబం రోడ్డున పడింది. మృతునికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఇంటికి పెద్ద దిక్కుగా ఉంటూ, రెక్కాడితే గాని డొక్కాడని ఆ పేద కుటుంబాన్ని సాకుతున్న తండ్రి ఇక లేడనే నిజాన్ని ఆ పిల్లలు జీర్ణించుకోలేకపోతున్నారు. తండ్రి శవాన్ని పట్టుకుని ఆ ఇద్దరు ఆడపిల్లలు చేస్తున్న రోదనలు గ్రామంలో ప్రతి ఒక్కరినీ కంటతడి పెట్టించాయి. "మాకు ఇక ఎవరున్నారు నాన్న.." అంటూ వారు పడుతున్న ఆవేదన వర్ణనాతీతం. ఈ సంఘటన కేవలం ఒక వ్యక్తి మరణం కాదు.. వేసవి కాలంలో మత్స్యకారులు ఎదుర్కొంటున్న స్థితికి అద్దం పడుతోంది. ఎండలు ముదురుతుంటే సాధారణ ప్రజలు ఇళ్లకే పరిమితమవుతారు. కానీ, మత్స్యకారుల జీవితం అలా కాదు. నీళ్లతోనే వారి బంధం.. ఎండలోనే వారి శ్రమ. ఎండల తీవ్రతకు చెరువుల్లో నీరు త్వరగా ఆవిరైపోతోంది. నీటి మట్టాలు తగ్గి, వేడి పెరగడంతో చేపలు పట్టడం మరింత శ్రమతో కూడుకున్న పనిగా మారింది. నెత్తిన సూర్యుడు మాడు పగులుతున్నా, కాళ్లు కాలే ఇసుక తిన్నెల్లో నడుస్తూ, గంటల తరబడి వేడి నీటిలో నిలబడి వలలు విసరాల్సి వస్తోంది. ఈ క్రమంలోనే ఎంతోమంది మత్స్యకారులు డిహైడ్రేషన్, వడదెబ్బ బారిన పడుతున్నారు. రోజు పొద్దున లేస్తే చెరువు గట్టుకు వెళ్లే మత్స్యకారుడికి ఎలాంటి బీమా రక్షణ గానీ, ఆరోగ్య భద్రత గానీ ఉండటం లేదు. ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు ఆ కుటుంబాలు పూర్తిగా వీధిన



పడుతున్నాయి.హన్మాండ్లు మృతి చెందిన విషయం తెల్సి రుద్రవరం గ్రామ సర్పంచ్ ఊరాడి సునీత రాజిరెడ్డి తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకుని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మత్స్యకారుల జీవితాలు అత్యంత దయనీయంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎండ తీవ్రతకు తాళలేక, కేవలం కుటుంబ పోషణ కోసం చెరువుకు వెళ్లిన మత్స్యకారుడు హన్మాండ్లు వడదెబ్బతో చనిపోవడం అత్యంత బాధాకరం అన్నారు. ఇద్దరు ఆడపిల్లలు ఉన్న ఆ పేద కుటుంబానికి ఇప్పుడు దిక్కులేకుండా పోయిందని, ప్రభుత్వం స్పందించి, మత్స్యకార సంక్షేమ నిధుల నుంచి ఆ కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించాలని కోరారు. అనాథలైన ఆ ఇద్దరు కుమార్తెల చదువుకు, భవిష్యత్తుకు భరోసా కల్పించాలని, బాధిత కుటుంబానికి ప్రభుత్వ పరంగా ఎక్స్‌గ్రేషియా అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. హన్మాండ్లు మృతితో రుద్రవరం గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

# హత్య కేసులో పది మంది నిందుతులకు యావజ్జీవకారాగార(జీవిత ఖైదు) శిక్ష

**- నేరం చేస్తే శిక్షలు తప్పవు,శిక్షలతోనే సమాజంలో మార్పు.**

**- జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.**

బోయినపల్లి మండలం/ప్రజాదివాస్ మే 18

బోయినపల్లి పోలీస్ స్టేషన్ లో నమోదైన హత్య కేసులో పది(10) మంది నిందుతులకు యావజ్జీవకారాగార (జీవితఖైదు) శిక్ష,ఒక్కొక్కరికి 6500/- రూపాయల జరిమాన విధించినట్లు సోమవారం రోజున సిరిసిల్ల జిల్లా ప్రధానన్యాయమూర్తి నీరజ కీలక తీర్పు వెల్లడించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.

నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన పోలీస్ అధికారులను, పబ్లిక్ ప్రాసిక్యూటర్లను, కోర్టు కానిస్టేబుళ్లను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అభినందించారు.

**కేసు వివరాలు....**

బోయినపల్లి మండలం స్థంబంపల్లి గ్రామానికి చెందిన తునికి లక్ష్మీనారాయణకి ఇద్దరు కుమారులు చిన్న కుమారుడు అయినటువంటి మహేష్ అదే గ్రామానికి చెందిన బొంగానీ పరిశరాములు యొక్క కూతురు ఒకరికొకరు ప్రేమించుకున్నారు.ఇట్టి విషయం నచ్చని అమ్మాయి వాళ్ళ కుటుంబ సభ్యులు మరియు



బంధువులు( పది మంది) కలిసి అబ్బాయి వల్ల ఇంటి మీదకి గొడవకి పోయి అబ్బాయి కుటుంబ సభ్యులను కట్టెలతో రాడ్ లతో మరియు చేతులతో కొట్టగా అబ్బాయి తండ్రి అయినటువంటి తునికి లక్ష్మీనారాయణకి బాగా గాయాలు అయ్యి చనిపోయాడు.ఇట్టి కేసులో మృతిని భార్య అయిన తునికి విజయ పిర్యాదు మేరకు బోయినపల్లి పోలీసులు కేసు నమోదు చేసి పది మంది నిందుతులను రిమాండ్ కి తరలించారు.అప్పటి వేములవాడ రూరల్ సీఐ నవీన్ కుమార్ కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయగా,ఈకేసు విచారణ దశలో అదనపు ఎస్పీ చంద్రయ్య పర్యవేక్షణలో వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్,కోర్టు మానిటరింగ్ ఎస్సై రవీంద్ర నాయుడు ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ సరేష్ , రాజేంద్ర ప్రసాద్ , కోర్టు మానిటరింగ్ కానిస్టేబుల్ నవీన్ లు కోర్టులో 20 మంది సాక్షులను ప్రవేశపెట్టగా ప్రాసిక్యూషన్ తరపున గత పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెంట శ్రీనివాస్ వాదించారు.శాస్త్రీయ ఆధారాలు మరియు సాక్ష్యాలను పరిశీలించిన గౌరవ న్యాయమూర్తి నేరం రుజువు కావడంతో 10 మంది నిందుతులకు జీవిత ఖైదుతో పాటు ఒక్కొక్కరికి 6500/- రూపాయల జరిమానా విధించడం జరిగింది.సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకోలేరని, శిక్షల ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని జిల్లా ఎస్పీ తెలిపారు. పోలీసులు మరియు ప్రాసిక్యూషన్ సమన్వయంతో వ్యూహాత్మకంగా న్యాయ విచారణ, న్యాయ నిరూపణ నిర్వహించి నిందితులకు తప్పనిసరిగా శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటారని తెలిపారు.పై కేసుల్లో నిందితులకు శిక్ష పడటంలో కృషి చేసిన అదనపు ఎస్పీ చంద్రయ్య, పీపీలు పెంట శ్రీనివాస్, అప్పటి ,ప్రస్తుత సి.ఐ లు నవీన్ కుమార్, శ్రీనివాస్, సిఎంఎస్ ఎస్ఐ రవీందర్ నాయుడు, బోయినపల్లి ఎస్ ఐ రమాకాంత్,కోర్ట్ మానిటరింగ్ కానిస్టేబుల్ నవీన్,కోర్టు కానిస్టేబుల్ సరేష్ , రాజేంద్ర ప్రసాద్ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# నేరాల నియంత్రణకు సీసీ కెమెరాల ఏర్పాటు పనులు ప్రారంభం

ముస్తాబాద్/మే 18 ప్రజా దివాస్



రాజన్న సిరిసిల్ల ముస్తాబాద్ పట్టణ కేంద్రంలో నేరాల నియంత్రణకు స్థానిక ఎస్సై గణేష్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో సీసీ కెమెరాల ఏర్పాటు పనులు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తలారి రాణి- నర్సింలు మాజీ ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ ఉప సర్పంచ్ తాళ్ల విజయ్ మరియు మండల నాయకులు ఎదునూరి భానుచందర్ మీడిదొడ్డి భాను కుమార్ సీనియర్ నాయకులు ఉచ్చిడి బాల్ రెడ్డి ముద్దం రాజు మట్ట రమణారెడ్డి కనమెని శ్రీనివాస్ రెడ్డి ముత్యాల దేవేందర్ బండారి సాయి పోతారం నవీన్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 2కె రన్ ప్రారంభించిన ఎంపీడీవో సుభాషిని

**– గౌతమ్ పూర్ నుండి రుద్రంపూర్ ప్రగతి మైదానం వరకు టు కే రన్**

ప్రజాదివాస్

చుంచుపల్లి :ప్రజా పాలన 99 రోజుల ప్రణాళికలో భాగంగా యువజనోత్సవ వారోత్సవాలు యూత్ వీక్ యోగ, ఏరోబిక్స్ 2 కే రస్ ప్రారంభం..తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా తేదీ 18 మేనుండి 23 మే వరకు జిల్లా మండల స్థాయిలలో యువజన వారోత్సవాలు యూత్ వీక్ అత్యంత ఘనంగా గౌతమ్ పూర్ నుండి ప్రారంబించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చించుపల్లి ఎంపీడీవో సుభాషిని టూ టౌన్ ఎస్ఐ కిషోర్ ఎం పి ఓ సంధ్య పాల్గొన్నారు.ప్రజా ప్రగతి ప్రణాళిక లో



భాగంగా ఫిట్ ఒ యాక్టివ్ తెలంగాణ అనే నినాదంతో యోగ, ఏరోబిక్స్ 2 కే మారథాన్ రన్ కార్యక్రమాన్ని గౌతమ్ పూర్ కాలనీ పంచాయతీ కార్యాలయం నుండి రుద్రంపూర్ సింగరేణి ప్రగతి వనం వరకు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ముందుగా జండా ఊపి ప్రారంభించిన ఎంపీడీవో సుభాషిని.ఈ కార్యక్రంలో ద్వాక్రా మహిళలు యూత్, క్రీడాకారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు ఎంపీడీవో సుభాషిని టు టౌన్ ఎస్ఐ కిషోర్ మాట్లాడుతూ క్రీడలు శారీరక శ్రమ ద్వారానే ఆరోగ్యం పొందడానికి అవకాశం ఉందని, ఆరోగ్య తెలంగాణ ఫిట్ ఫిట్ ఒ ఆక్టివ్ తెలంగాణ సాదన ధ్యేయంగా ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని తెలిపారు.ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తుందని క్రీడల ద్వారా చిన్న పిల్లల దగ్గర నుంచి అన్ని వయసుల వారు ఆరోగ్యం ఫిట్నెస్ కలిగి ఉండాలని అందరూ కుడా క్రీడలలో భాగస్వామిలవటం మన ఆరోగ్యాన్ని రక్షించుకోవడం అని వారన్నారు. ఈ కార్యక్రమంలో గౌతంపూర్ ఉపసర్పంచ్ గంగారం రుద్రంపూర్ ఉపసర్పంచ్ తోటరాజు వివోఏ లు ఆశ వర్కర్లు అంగన్వాడీలు స్కూల్ టీచర్లు పంచాయతీ సెక్రటరీలు గౌతమ్ పూర్ ప్రజలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.
8

# శాంతియుత వాతావరణంలో పండగలు జరుపుకోవాలి

ప్రజాదివాస్

మత పెద్దలతో ఏర్పాటు చేసిన పీస్ కమిటీ మీటింగ్లో కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణకొత్తగూడెం :శాంతియుత వాతావరణంలో పండుగలను ప్రజలు ఆనందంగా జరుపుకోవాలని కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ అన్నారు.రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా సోమవారం కొత్తగూడెం 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్ ఒ ఎంఫంక్షన్ హాలు నందు పట్టణంలోని మతపెద్దలతో పీస్ కమిటీ మీటింగ్ ను నిర్వహించారు.ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాంతంగా పండగలను ప్రతి ఒక్కరూ జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.ప్రజలంతా పండుగలను మతసామరస్యంతో జరుపుకునే విధంగా ఆయా మతాల పెద్దలు ప్రజల్లో సమన్వయం ఏర్పడేలా చేయాలన్నారు.పండుగ ఏ మతానిది అయిన సామరస్యత చాలా మంచి సంబంధాలను పెంపొందిస్తుందన్నారు.రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా శాంతియుత వాతావరణంలో జరిగేలా మత పెద్దలు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే అసాంఘిక శక్తులపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని,ఎవరైనా గొడవలు సృష్టించేలా వ్యవహరిస్తే వెంటనే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం



జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో కొత్తగూడెం పట్టణంలోని అన్ని మతాల పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ పీస్ కమిటీ సమావేశంలో కొత్తగూడెం 2టౌన్ ఇన్స్పెక్టర్ ప్రతాప్,చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,1టౌన్ సీఐ కరుణాకర్,3టౌన్ సీఐ ఇంద్రాసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనవనాధుల పిదులగుట్ట పై అన్నదానశీ నిర్వహించిన కోడె నాగమణి- సౌరవ్

**-గటడి గుండు మహేష్-సౌమ్య**
**-జనార్దన్ గంగా ప్రసాద్ -శృతి**
**-కోడే నాగమణి -సౌరబ్**

ప్రజాదివాస్

ఆర్మల్ పట్టణంతో ఎంతో ప్రసిర్ధమైన పుణఌక్షేత్రం శ్రానవనాథం సిద్ధుల గుట్టి. ఉదయం నుండి భక్తులు గుట్టపైకి అధిక సమ్యం విచ్చేసి వివాలయాలో పంచావతాలతో బిత్వపత్రులతో అభిషేకాలు నిర్వహించి రామాలయం, దుర్గామాలో, దత్తాత్రేయ, అయ్యప్ప, ఎల్లమ్మతల్లి, ఏకశిల సంభం వద్ద గల హనుమాన ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.వేసవి సెలవులు కావడం వలన ఎండాను కుండా లేడి చేయకుండా.. చిన్నా పెద్దా తేడాలు లేకుండా కుటుంబ సమేతంగా విచ్చేసి స్వామి యిరి ఏ దర్మంచుకొని అన్నీ





ప్రసాదమం స్వీకరించి చిత్రన్స్ పారేతో కుటుంబ సభ్యులతో ఎంతో ఆనందంగా గడిపారు.ప్రాప్రాతి నందశ్వర మహారాజ ఆద్వర్యంలో రామాలయం నుండి నేను వరకు తిరిగి రామాలయం వరకు స్వామివారి పల్లకీసేవ నిర్వహించడం జరిగింది, భజన మండలి వారి భక్తి గీతాలు, మరియు భడినలు భక్తులను ఎంతో ఆకట్టుకున్నాయి.అన్నప్రసాదవం గటడి గుండు మహేష్ -సౌమ్య జనార్ధన్ గంగాప్రసాద్-శృతి కుటుంబ సభ్యులు గుట్ట పైకి విచ్చేసిన భక్తులందరికి అన్నీ ప్రసాదాన్ని అందడే. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ కమిటి వారు అన్నీ ఏర్పాట్లు చేశారు. అన్నాప్రసాదాన్ని స్వీకరించి భక్తులు ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఇది కార్యక్రమంలో బి. సుమన్, పి.సి. గంగారెడ్డి, కొడిగెల మల్లయ్య, చరకండి, పిమ్మరవి, సంధ్య, బిట్టు శంకర్, చందేసి శ్రీనివాస్, ప్రశాంత్ గౌడ్, కంతం మంచిల మరళి, హజారి అంతాజి సతీష్, అలిశెట్టి నరేష్ రామాగాజ్ సిద్దులగుట్ట సేవాసమితి, భజన మండలివారు మరి యంభక్తు లందరు పాల్గొన్నారు.

# నాగర్ కర్నూల్ జిల్లా గిరిజన పాఠశాలల్లో నిబంధనలకు విరుద్ధంగా డిప్యూటేషన్లు

**– విచారణ జరిపించి అక్రమ డిప్యూటేషన్లు రద్దు చేస్తాం..... వి.సర్వేశ్వర్ రెడ్డి**

ప్రజాదివాస్

నాగర్ కర్నూల్ జిల్లా గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలో నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న అక్రమ డిప్యూటేషన్లపై రైట్ టు ఇన్ఫర్మేషన్ సేవా సొసైటీ (ఆర్టిఐఎస్ఎస్) వారి వేటు పడనుంది. సొసైటీ జాతీయ అధ్యక్షుడు బాబు రామ్ నాయక్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని గిరిజన సంక్షేమ శాఖ కమిషనరేట్ కార్యాలయంలో అడిషనల్ డైరెక్టర్ నీ కలిసి రాతపూర్వక ఫిర్యాదును సమర్పించింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు బాబు రామ్ నాయక్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా గిరిజన సంక్షేమ అధికారి నిబంధనలను పక్కకు పెట్టి కొందరు ఉపాధ్యాయుల కోసం అక్రమంగా డిప్యూటేషన్లు ఇస్తూ విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్నారని మండిపడ్డారు. కల్వకుర్తి, జంగంరెడ్డిపల్లి, మన్ననూర్, ఉడిమిళ్ళ, చెంచుగూడెం, లింగాల, నార్లాపూర్ వంటి గిరిజన బాలికల పాఠశాలలో కేవలం మహిళా సిబ్బంది మాత్రమే ఉండాలన్న నిబంధనను పక్కకు పెట్టి పురుష సిబ్బందిని కొనసాగించడం పై విద్యార్థినిల భద్రతకు ముప్పుగా మారిందని వారి స్థానంలో వెంటనే మహిళా సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. సేకరించిన గిరిజన సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గిరిజన విద్యార్థుల విద్యతో పాటు బాలికల భద్రతతో ఆడుకుంటే



సైన్ చేయి లేదని స్పష్టం చేశారు నాగర్ కర్నూల్ జిల్లాలో అక్రమ డిప్యూటేషన్ లపై తక్షణమే విచారణ జరిపించి నిబంధనలకు విరుద్ధంగా ఉన్న పోస్టింగ్ లను రద్దు చేస్తామని అధికారికంగా హామీ ఇచ్చారు. అధికారి స్పందన పై హర్షణ వ్యక్తం చేసిన బాబు రామ్ నాయక్ ఒకవేళ చర్యలు తీసుకోవడంలో నిండా వహిస్తే కమిషనరేట్ ఆఫీస్ ముందు పెద్ద ఎత్తున నిరసనలు చేపడతామని హెచ్చరించారు.

# విద్యారంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది

**– టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి**

ప్రజాదివాస్



కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా సంగారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల లో జరిగిన విద్యా వారోత్సవాలకు నిర్మలా జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కళాశాల లో ఆన్లైన్ తరగతుల కోసం నూతనంగా ఏర్పాటు చేసిన మానిటర్ లను ఆమె లాంఛనంగా ప్రారంభించారు. విద్యార్థులతో కలిసి ముచ్చటించారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాల విద్యార్థినులు అన్ని రంగాల్లో ముందుండాలని అన్నారు. భవిష్యత్తు పై స్పష్టమైన దృష్టి తో ఇప్పటినుండే కష్టపడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కూన సంతోష్, ప్రిన్సిపాల్ సునీత, లెక్చరర్ శ్రీనివాస్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు

# శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తుల రద్దీ



వేములవాడ/ప్రజాదివాస్ మే 18

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో వేసవి సెలవులు మరియు సోమవారం సందర్భంగా భక్తుల రద్దీ భారీగా నెలకొంది."కోరిన కోర్కెలను కొంగు బంగారంగా తీర్చే రాజన్న--భీమన్న" అనే విశ్వాసంతో తెలంగాణ నలుమూలల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కూడా భక్తులు ఆలయానికి తరలివచ్చారు. కాలేశ్వరం ముక్తేశ్వర స్వామి దేవస్థానం సరస్వతి నది అంత్య పుష్కరాలు, సమ్మక్క సారలమ్మ జాతర, అలాగే తిరుమల తిరుపతి దేవస్థానం మరియు శ్రీశైలం దేవస్థానం వంటి పుణ్యక్షేత్రాలకు వెళ్లే ముందు వేములవాడకు వచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకోవడం ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న ఆనవాయితీగా భక్తులు భావిస్తున్నారు.ఉద్యోగాలు, విదేశీ అవకాశాలు, సంతానప్రాప్తి, నూతన దంపతుల శుభజీవితం, కుటుంబ సౌఖ్యం వంటి కోరికలు స్వామివారిని ప్రార్థిస్తే నెరవేరుతాయని భక్తుల విశ్వాసం. కోరికలు తీరిన అనంతరం భక్తులు తలనీలాలు, కోడెమొక్కులు, రుద్రాభిషేకాలు, అన్నపూజలు, నిత్య కళ్యాణాలు, చండీ హోమాలు, శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు, మహాలింగార్చనలు, ఆకుల పూజలు తదితర మొక్కులు చెల్లిస్తున్నారు. అలాగే స్వామివారిపై విశ్వాసమున్న భక్తులు ఆలయ నిర్మాణం మరియు అభివృద్ధికి తమ వంతు సహాయంగా విరాళాలు కూడా సమర్పిస్తున్నారు. భక్తులు స్వామివారికి తులాభారంగా బెల్లం, చక్కెర మరియు ఇతర నైవేద్యాలను సమర్పిస్తూ తమ భక్తిని చాటుకుంటున్నారు. ఆలయానికి వచ్చిన భక్తుల కోసం నిత్య అన్నదాన సత్రంలో ఉదయం 6 గంటల నుండి 10:30 గంటల వరకు అన్నసత్ర టికెట్లు ఆలయ ప్రచార శాఖలో అందుబాటులో ఉంచినట్లు అధికారులు తెలిపారు. స్వామివారి నివేదన అనంతరం నిత్య అన్నప్రసాద వితరణ కొనసాగుతోంది.సోమవారం సందర్భంగా భక్తుల సంఖ్య అధికంగా ఉండటంతో ఆలయ ఈవో ఎల్. రమాదేవి ఆలయంలో క్షేత్రస్థాయిలో పరిశీలనలు నిర్వహించారు. అతి శీఘ్ర దర్శనం, శీఘ్ర దర్శనం, ఉచిత దర్శనం, అభిషేక టికెట్ల కౌంటర్లు, అద్దె కోడెల విభాగం తదితర ప్రాంతాలను స్వయంగా పరిశీలించి భక్తులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో డీఈఓ భాస్కర శర్మ, ఆలయ ఏఈఓ జి. శ్రావణ్, ప్రోటోకాల్ ఏఈఓ జి. అశోక్, ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఎస్ఐహెచ్ఎంలో ఘనంగా పర్యాటక వారోత్సవాలు: రూ. 5 కోట్లతో కళాశాల బలోపేతానికి మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రకటన

ప్రజాదివాస్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక'లో భాగంగా కోహీర్ మండలంలోని కవేలి చౌరస్తా వద్ద గల స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హాస్పిటాలిటీ మేనేజ్మెంట్ సంస్థలో పర్యాటక వారోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథిగా విచ్చేసి ఈ వారోత్సవాలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కార్, తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ ఎన్. గిరిధర్ రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జహీరాబాద్ ఇంచార్జి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కోర్సులు, పోస్టర్ ఆవిష్కరణ ఈ సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ సహకారంతో సంస్థలో నూతనంగా ప్రవేశపెట్టిన బేకరీ, కన్ఫెక్షనరీ కోర్సులను మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. వీటితో పాటు 'నిథమ్'విద్యా సంవత్సరానికి సంబంధించిన బీబీఏ , ఎంబీఏ కోర్సుల అడ్మిషన్ల ప్రక్రియను ప్రారంభించడంతో పాటు, పర్యాటక శాఖ రూపొందించిన 'టూరిస్ట్ గైడ్' పోస్టర్‌ను ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి జూపల్లి కృష్ణారావును రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ ఎన్. గిరిధర్ రెడ్డి ఘనంగా సన్మానించారు.అనంతరం ఏర్పాటు



చేసిన సభలో మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. సుదీర్ఘ కాలంగా నిరుపయోగంగా ఉన్న ఎస్ఐహెచ్ఎం సంస్థను పునఃప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి: ఈ సంస్థను కార్పొరేట్ స్థాయిలో బలోపేతం చేసేందుకు రూ. 5 కోట్లు మంజూరు చేయనున్నట్లు మంత్రి కీలక ప్రకటన చేశారు.గ్రామీణ ప్రాంత యువతీ యువకుల్లో వృత్తిపరమైన నైపుణ్యాలు పెంపొందించి, వారి కాళ్లపై వారు నిలబడేలా చేయాలనే ఉద్దేశంతో దశాబ్దాల క్రితం ఈ సంస్థను ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు స్వయం ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని వివరించారు. ఎస్ఐహెచ్ఎంలో చేరిన పేద విద్యార్థులకు ఆర్థిక భారం పడకుండా ఉండేందుకు, వారికి స్టైఫండ్ అందించే దిశగా ప్రభుత్వం తగిన కృషి చేస్తుందని మంత్రి హామీ ఇచ్చారు. సాంకేతిక పరిజ్ఞానంతో ప్రపంచమే



ఒక కుగ్రామంగా మారిన ఈ యుగంలో, ప్రైవేట్ రంగంలో పుష్కలంగా ఉపాధి అవకాశాలు ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. యువత పర్యాటక, ఆతిథ్య (హాస్పిటాలిటీ) రంగాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, కేవలం కోర్సులకే పరిమితం కాకుండా భాషా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, విదేశీ భాషలను కూడా నేర్చుకోవాలని సూచించారు. పిల్లల ఉపాధి కోర్సుల విషయంలో తల్లిదండ్రులు కూడా వారిని ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ స్పెషల్ సీఎస్ వాణిప్రసాద్, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ పరితోష్ పంకజ్, నిథమ్ డైరెక్టర్ వెంకట రమణ, ఆత్మ కమిటీ చైర్మన్ రాంలింగారెడ్డి, సీడీసీ చైర్మన్ ముబీన్, జహీరాబాద్ ఉ కోహీర్ మున్సిపల్ చైర్మన్లు యునూస్, అశోక్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవో 679 తో తెలంగాణ ఉద్యమకారులకు అరుదైన గౌరవం

**– ఎమ్మెల్యే వంశీకృష్ణకు సన్మానం చేసిన ఫ్రీడమ్ ఫైటర్ శ్రీనివాస్**

ప్రజాదివాస్



దశాబ్దాల కాలంగా చిరకాల స్వప్నం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులను , అమరవీరుల కుటుంబాలకు గుర్తింపుకు నోచుకోకుండా ఉద్యమకారులను గత ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం విస్మరించింది. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో ఉద్యమకారులను గుర్తించడానికి కేశవరావు ఆధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 679 జీవోను విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం గౌరవనీయులైన ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి సహచర బృందానికి అచ్చంపేట స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గారికి టీజేఏసీ తరపున కృతజ్ఞతగా సన్మానించారు. అమరవీరుల కుటుంబాలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అరుదైన గౌరవం దక్కిందని టీజేఏసీ అచ్చంపేట ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

# డీఎస్పీ ఆధ్వర్యంలో నల్లమల్ల అడవుల్లో ఫైర్ మాక్ డ్రిల్ కార్యక్రమం

**– అటవీ శాఖ, ఎస్డీఆర్ఎఫ్, పోలీసుల సంయుక్త వ్యాయామం**

ప్రజాదివాస్




నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం మండలం నల్లమల్ల అడవుల్లో ఎండ తీవ్రతకు సంబంధించి అగ్ని ప్రమాదాలను ఎదుర్కొనేందుకు జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ మరియు కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అమ్రాబాద్ మండలం నల్లమల్ల అటవీ పరిధిలోని రాసనూల బావి వద్ద మాక్ డ్రిల్ అనే భారీ కార్యక్రమాన్ని నిర్వహించారు. వేసవికాలంలో అడవుల్లో అకస్మాత్తుగా చెలరేగే మంటలను ఎలా అదుపు చేయాలి. అదేవిధంగా వన్యప్రాణులను, మీ సంపదను ఎలా రక్షించాలి అనే అంశాలపై ఈ శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడవి శాఖ అధికారులు, ఎస్డీఆర్ఎఫ్ (ఫైర్ సిబ్బంది), ఆరోగ్యశాఖ సిబ్బంది మరియు పోలీసు అధికారులు పాల్గొని తమ ప్రతిభను కనబరిచారు. నల్లమల అడవుల రక్షణకు ఇటువంటి ముందస్తు సూచనలు ఇవ్వడం వల్ల సామాన్యులకు ఎంతో దోహదపడతాయని అధికారులు పేర్కొన్నారు.

# మక్కజొన్న రైతులను నరకయాతన పెడుతున్నా అధికారులు దళారుల తీరుపై మండిపడ్డ : బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొమ్ము రాంబాబు

ప్రజాదివాస్

జగిత్యాల, పెద్దపల్లి జిల్లాల సరిహద్దు ప్రాంతాల్లో మక్కజొన్న రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొమ్ము రాంబాబు మండిపడ్డారు. జగిత్యాల జిల్లా ఎండపెల్లి మండల రైతులు మొక్కజొన్న పంటను అమ్ముకునేందుకు పెద్దపల్లి జిల్లా ధర్మారం మార్కెట్‌కు తరలిస్తూన్న మొక్కజొన్న రైతులకు అధికారులు దళారులు నరకయాతనకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ధర్మారం కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న అవకతవకలను ఆయన తీవ్రంగా ఖండించారు.సాకులు చెబుతూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు అని .మార్కెట్ యార్డులకు పంటను తీసుకొచ్చిన రైతులకు కనీస సౌకర్యాలు కల్పించాల్సిన అధికారులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని రాంబాబు విమర్శించారు. బార్దాన్ (గన్ని బ్యాగులు) లేవని, వే బ్రిడ్జి అందుబాటులో లేదని చెబుతూ రైతులను రోజుల తరబడి నిరీక్షింపజేస్తున్నారని అన్నారు. ఇలాంటి కుంటి సాకులతో అన్నదాతలను ఇబ్బందులకు




గురిచేయడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని ధ్వజమెత్తారు..మద్దతు ధర 2,400. ఉంటే రైతుకు మాత్రం 1,500 ధర కట్టిస్తున్నారని రైతులకు 900 కట్ చేస్తున్నారని మండిపడ్డారు మక్కజొన్నకు ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర క్వింటాలుకు 2,400 ఉండగా, క్షేత్రస్థాయిలో దళారులు కేవలం 1,500కే కొనుగోలు చేస్తూ రైతులను దోచుకుంటున్నారని రాంబాబు ఆరోపించారు. కొనుగోలు కేంద్రాల్లో కావాలనే జాప్యం సృష్టించడం వల్ల దళారులు రంగప్రవేశం చేసి రైతుల బలహీనతను ఆసరాగా చేసుకుంటున్నారని పేర్కొన్నారు. అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వల్లే దళారులు రెచ్చిపోతున్నారని విమర్శించారు దిగుబడిపై ఆంక్షలు ఎందుకు ప్రస్తుతం మక్కజొన్న ఎకరానికి సగటున 40 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తోందని, కానీ అధికారులు కేవలం 24 క్వింటాళ్లకే పరిమితి విధించడం రైతులపై అన్యాయమని రాంబాబు ప్రశ్నించారు. మిగిలిన పంటను రైతులు ఎక్కడ అమ్ముకోవాలని నిలదీశారు. వాస్తవ దిగుబడి మొత్తాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. మార్క్ ఫైడ్ తక్షణ చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని రైతులు తమ పంటను ఏ మార్కెట్‌లోనైనా స్వేచ్ఛగా విక్రయించేలా మార్క్ ఫైడ్ ప్రత్యేక చర్యలు చేపట్టాలని రాంబాబు డిమాండ్ చేశారు. జిల్లా సరిహద్దుల పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేయకుండా వెంటనే కొనుగోళ్లు ముమ్మరం చేయాలని కోరారు. రైతుల సమస్యలు పరిష్కరించకపోతే బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు మొక్కజొన్న రైతులు తదితరులు పాల్గొన్నారు

# మానవత్వం చాటుకున్న రైసింగ్ స్టార్ యూత్ సభ్యులు

**– దేవమ్మ కుటుంబానికి రూ.25 వేల ఆర్థిక సాయం**



ప్రజాదివాస్

దామెర గ్రామానికి చెందిన దేవమ్మ కుటుంబానికి రైసింగ్ స్టార్ యూత్ సభ్యులు మరియు దాతల సహకారంతో రూ.25 వేల ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. బాధిత కుటుంబం ఆర్థికంగా వెనుకబడిన పరిస్థితిని గుర్తించి మానవతా దృక్పథంతో యువత ముందుకు వచ్చి ఈ సహాయ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వేల్పుల రాజ్ కుమార్ మాట్లాడుతూ,కష్టకాలంలో దేవమ్మ కుటుంబానికి అండగా నిలిచి మంచి మనసుతో ఆర్థిక సాయం అందించిన ప్రతి ఒక్క దాతకు, రైసింగ్ స్టార్ యూత్ సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. సమాజంలో సేవా భావంతో యువత ముందుకు రావడం అభినందనీయమని, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెందరికో ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.అలాగే భవిష్యత్తులో కూడా రైసింగ్ స్టార్ యూత్ సభ్యులు సమాజ సేవలో ముందుండి అవసరమైన వారికి సహాయం చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో 3వ వార్డు సభ్యులు దామెర అఖిల్-నితిన్, మంద కట్టయ్య, దౌడు సురేష్, దామెర లక్ష్మీనారాయణ, దామెర సతీష్, ఈసంపల్లి సందీప్, ఎడ్ల ప్రణయ్, దామెర నరేష్, ఎడ్ల ప్రేమ్ కుమార్, మామిడి వేణు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్‌లో 19న జాబ్ మేళా 50 ఖాళీల భర్తీకి అవకాశాలు

**– సి ఎస్ సి హెల్త్ కేర్‌లో ఫ్లెబోటమిస్ట్, నర్సింగ్, పారా మెడికల్ పోస్టులకు నియామకాలు – సంస్థ రిజినల్ మేనేజర్ వద్ది హరీష్**

**– నిరుద్యోగ యువత కోసం వరంగల్ ఉపాధి శాఖ పెద్దపీట**

ప్రజాదివాస్

వరంగల్ జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో నిరుద్యోగ యువత కోసం ఈ నెల 19వ తేదీన జాబ్ మేళా నిర్వహించబడుతున్నది. ప్రైవేట్ రంగంలో ఉద్యోగావకాశాలను అందించడానికి చేపట్టిన ఈ మేళాలో సి ఎస్ సి హెల్త్ కేర్ సంస్థలోని వివిధ విభాగాల్లో మొత్తం 50 ఉద్యోగాలు భర్తీ చేయనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి తెలిపారు.జాబ్ మేళా ఉదయం 11 గంటలకు, హనుమకొండలోని గవర్నమెంట్ ఐటీఐ (బాయ్స్), ములుగు రోడ్ వద్ద జరుగనుంది.

18 నుంచి 35 సంవత్సరాల మధ్య వయస్సు గల పురుషులు, మహిళలు దరఖాస్తు చేసుకోవచ్చు.సి ఎస్ సి హెల్త్ కేర్ సంస్థలో ఫ్లెబోటమిస్ట్ లు, పారా మెడికల్ స్టాఫ్, నర్సులు వంటి పోస్టుల కోసం నియామకాలు జరుగనున్నాయి. అర్హతలుగా బిఎస్సీ ఎం ఎల్ టి , ఎం ఎల్ టి , డి ఎం ఎల్ టి, బి ఎస్సీ నర్సింగ్ , జి ఎన్ ఎం , కోర్సులు ఉత్తీర్ణత అవసరం. ఎంపికైన వారికి 12,500 నుండి 25,000 వరకు జీతం ఉండనుంది.ఉద్యోగావకాశాలు వరంగల్, నెక్కొండ, నర్సంపేట , పర్వతగిరి, వర్ధన్నపేట, సంగెం , రాయపర్తి ప్రాంతాల్లో ఉండనున్నాయి.అభ్యర్థులు తమ విద్యార్హత సర్టిఫికేట్లు, బయోడేటాతో జాబ్ మేళాకు హాజరుకావాలని ఉపాధి శాఖ అధికారులు సూచించారు. మరిన్ని వివరాల కోసం జిల్లా ఉపాధి కార్యాలయం అధికారిక సోషల్ మీడియా పేజీ "డీ బివరంగల్ " ను సందర్శించాలని తెలిపారు.






District Employment Warangal

తెలంగాణా ప్రభుత్వము
ఉపాధి కల్పన మరియు శిక్షణా శాఖ

జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం,
వరంగల్ జిల్లా

తేది :- 16.05.2026

జాబు మేళ పత్రిక ప్రకటన

ఉమ్మడి వరంగల్ జిల్లా లోని నిరుద్యోగ యువతీ యువకు లకు తెలియ జేయునది ఏమనగా CSC HEALTH CARE Company తేది: 19.05.2026(మంగళ వారం) రోజున ములుగు రోడ్ ప్రభుత్వ ఐ.టి.ఐ క్యాంపస్ వద్ద ఉన్న జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయం, నందు జాబ్ మేళా(Private Jobs) నిర్వహిస్తున్నము . ఈ సదవకాశాన్ని 18సం: నుండి 35 : సంవత్సరాల మధ్య గల నిరుద్యో యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ జిల్లా ఉపాధి కల్పన అధికారి బి.సాత్విక, గారు తెలిపినారు .

కంపెనీ పేరు విద్యార్హతలుమరియు వివరములు

| Sl. No | NAME OF THE COMPANY | job Role (ON ROLL ) | Vacancy | Salary | Male /Female | AGE | Qualification | Job Location |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | CSC HEALTH CARE | 1)Phlebotomists 2)Para medical staff 3)Nurses | 50 | 12500/- upto 25000/- | Male / Female | 18 To 35 | BSC (MLT) BSC Nursing M.P.H.W MLT DMLT G.N.M | Warangal Nekkonda Narsampet Parvathagiri Wardhannapet Sangem Rayaparthy |

అర్హత మరియుఆసక్తి గల ఉమ్మడి వరంగల్ జిల్లా నిరుద్యోగ యువకులు తమ బయోడాటా లేదా రెస్యూములతో పాటు, విద్యార్హత సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలతో ఉదయం11:00 గం. నుండి మధ్యాన్నం 2 గం.వరకుతేది19.05.2026(మంగళవారం)రోజునVENUE:DISTRICT EMPLOYMENT EXCHANGE WARANGAL GOVT ITI (Boys) Mulugu Road ,Hanumakonda జరుగు జాబ్ మేళాకు హాజరు కావలసిందిగా కోరుతున్నారు. For More Details Follows Instagram Page " dee_warangal_"

జిల్లా ఉపాధి కల్పనా అధికారి,
వరంగల్ జిల్లా.
District Employment Office
WARANGAL

దిని ప్రతి శ్రీయుత ఉప సంచాలకులు ,జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి కార్యాలయం ,వరంగల్ జిల్లా గారికి సమర్పిస్తున్న అన్ని దిన పత్రికలలో ప్రకటించుట కు కోరనైనది

ప్రజా దివాస్ తెలుగు దినపత్రిక TGTEL/25/A0827
సోమవారం 18-05-2026

# ఎస్ఐహెచ్ఎంలో ఘనంగా పర్యాటక వారోత్సవాలు: రూ. 5 కోట్లతో కళాశాల బలోపేతానికి మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రకటన

ప్రజాదివాస్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక'లో భాగంగా కోహీర్ మండలంలోని కవేలి చౌరస్తా వద్ద గల స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హాస్పిటాలిటీ మేనేజ్మెంట్ సంస్థలో పర్యాటక వారోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథిగా విచ్చేసి ఈ వారోత్సవాలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కార్, తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ ఎన్. గిరిధర్ రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జహీరాబాద్ ఇంచార్జి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కోర్సులు, పోస్టర్ ఆవిష్కరణ ఈ సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ సహకారంతో సంస్థలో నూతనంగా ప్రవేశపెట్టిన బేకరీ, కన్ఫెక్షనరీ కోర్సులను మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. వీటితో పాటు 'నిథమ్'విద్యా సంవత్సరానికి సంబంధించిన బీబీఏ , ఎంబీఏ కోర్సుల అడ్మిషన్ల ప్రక్రియను ప్రారంభించడంతో పాటు, పర్యాటక శాఖ రూపొందించిన 'టూరిస్ట్ గైడ్' పోస్టర్‌ను ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి జూపల్లి కృష్ణారావును రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ ఎన్. గిరిధర్ రెడ్డి ఘనంగా సన్మానించారు.అనంతరం ఏర్పాటు



చేసిన సభలో మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. సుదీర్ఘ కాలంగా నిరుపయోగంగా ఉన్న ఎస్ఐహెచ్ఎం సంస్థను పునఃప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి: ఈ సంస్థను కార్పొరేట్ స్థాయిలో బలోపేతం చేసేందుకు రూ. 5 కోట్లు మంజూరు చేయనున్నట్లు మంత్రి కీలక ప్రకటన చేశారు.గ్రామీణ ప్రాంత యువతీ యువకుల్లో వృత్తిపరమైన నైపుణ్యాలు పెంపొందించి, వారి కాళ్లపై వారు నిలబడేలా చేయాలనే ఉద్దేశంతో దశాబ్దాల క్రితం ఈ సంస్థను ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు స్వయం ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని వివరించారు. ఎస్ఐహెచ్ఎంలో చేరిన పేద విద్యార్థులకు ఆర్థిక భారం పడకుండా ఉండేందుకు, వారికి స్టైఫండ్ అందించే దిశగా ప్రభుత్వం తగిన కృషి చేస్తుందని మంత్రి హామీ ఇచ్చారు. సాంకేతిక పరిజ్ఞానంతో ప్రపంచమే



ఒక కుగ్రామంగా మారిన ఈ యుగంలో, ప్రైవేట్ రంగంలో పుష్కలంగా ఉపాధి అవకాశాలు ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. యువత పర్యాటక, ఆతిథ్య (హాస్పిటాలిటీ) రంగాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, కేవలం కోర్సులకే పరిమితం కాకుండా భాషా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, విదేశీ భాషలను కూడా నేర్చుకోవాలని సూచించారు. పిల్లల ఉపాధి కోర్సుల విషయంలో తల్లిదండ్రులు కూడా వారిని ప్రోత్సహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ స్పెషల్ సీఎస్ వాణిప్రసాద్, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ పరితోష్ పంకజ్, నిథమ్ డైరెక్టర్ వెంకట రమణ, ఆత్మ కమిటీ చైర్మన్ రాంలింగారెడ్డి, సీడీసీ చైర్మన్ ముబీన్, జహీరాబాద్ ఌ కోహీర్ మున్సిపల్ చైర్మన్లు యునూస్, అశోక్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవో 679 తో తెలంగాణ ఉద్యమకారులకు అరుదైన గౌరవం

**- ఎమ్మెల్యే వంశీకృష్ణకు సన్మానం చేసిన ఫ్రీడమ్ ఫైటర్ శ్రీనివాస్**

ప్రజాదివాస్



దశాబ్దాల కాలంగా చిరకాల స్వప్నం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులను , అమరవీరుల కుటుంబాలకు గుర్తింపుకు నోచుకోకుండా ఉద్యమకారులను గత ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం విస్మరించింది. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో ఉద్యమకారులను గుర్తించడానికి కేశవరావు ఆధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 679 జీవోను విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం గౌరవనీయులైన ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి సహచర బృందానికి అచ్చంపేట స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గారికి టీజేఏసీ తరఫున కృతజ్ఞతగా సన్మానించారు. అమరవీరుల కుటుంబాలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అరుదైన గౌరవం దక్కిందని టీజేఏసీ అచ్చంపేట ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

# డీఎస్పీ ఆధ్వర్యంలో నల్లమల్ల అడవుల్లో ఫైర్ మాక్ డ్రిల్ కార్యక్రమం

**- అటవీ శాఖ, ఎస్డీఆర్ఎఫ్, పోలీసుల సంయుక్త వ్యాయామం**

ప్రజాదివాస్



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం మండలం నల్లమల్ల అడవుల్లో ఎండ తీవ్రతకు సంబంధించి అగ్ని ప్రమాదాలను ఎదుర్కొనేందుకు జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ మరియు కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అమ్రాబాద్ మండలం నల్లమల్ల అటవీ పరిధిలోని రాసనూల బావి వద్ద మాక్ డ్రిల్ అనే భారీ కార్యక్రమాన్ని నిర్వహించారు. వేసవికాలంలో అడవుల్లో అకస్మాత్తుగా చెలరేగే మంటలను ఎలా అదుపు చేయాలి. అదేవిధంగా వన్యప్రాణులను, మీ సంపదను ఎలా రక్షించాలి అనే అంశాలపై ఈ శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడవి శాఖ అధికారులు, ఎస్డీఆర్ఎఫ్ (ఫైర్ సిబ్బంది), ఆరోగ్యశాఖ సిబ్బంది మరియు పోలీసు అధికారులు పాల్గొని తమ ప్రతిభను కనబరిచారు. నల్లమల అడవుల రక్షణకు ఇటువంటి ముందస్తు సూచనలు ఇవ్వడం వల్ల సామాన్యులకు ఎంతో దోహదపడతాయని అధికారులు పేర్కొన్నారు.

# మక్కజొన్న రైతులను నరకయాతన పెడుతున్నా అధికారులు దళారుల తీరుపై మండిపడ్డ : బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొమ్ము రాంబాబు

ప్రజాదివాస్

జగిత్యాల, పెద్దపల్లి జిల్లాల సరిహద్దు ప్రాంతాల్లో మక్కజొన్న రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొమ్ము రాంబాబు మండిపడ్డారు. జగిత్యాల జిల్లా ఎండపెల్లి మండల రైతులు మొక్కజొన్న పంటను అమ్ముకునెందుకు పెద్దపల్లి జిల్లా ధర్మారం మార్కెట్‌కు తరలిస్తున్న మొక్కజొన్న రైతులకు అధికారులు దళారులు నరకయాతనకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ధర్మారం కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న అవకతవకలను ఆయన తీవ్రంగా ఖండించారు.సాకులు చెబుతూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు అని .మార్కెట్ యార్డులకు పంటను తీసుకొచ్చిన రైతులకు కనీస సౌకర్యాలు కల్పించాల్సిన అధికారులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని రాంబాబు విమర్శించారు. బార్దాన్ (గన్ని బ్యాగులు) లేవని, వే బ్రిడ్జి అందుబాటులో లేదని చెబుతూ రైతులను రోజుల తరబడి నిరీక్షింపజేస్తున్నారని అన్నారు. ఇలాంటి కుంటి సాకులతో అన్నదాతలను ఇబ్బందులకు




గురిచేయడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని ధ్వజమెత్తారు..మద్దతు ధర 2,400. ఉంటే రైతుకు మాత్రం 1,500 ధర కట్టిస్తున్నారని రైతులకు 900 కట్ చేస్తున్నారని మండిపడ్డారు మక్కజొన్నకు ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర క్వింటాలుకు 2,400 ఉండగా, క్షేత్రస్థాయిలో దళారులు కేవలం 1,500కే కొనుగోలు చేస్తూ రైతులను దోచుకుంటున్నారని రాంబాబు ఆరోపించారు. కొనుగోలు కేంద్రాల్లో కావాలనే జాప్యం సృష్టించడం వల్ల దళారులు రంగప్రవేశం చేసి రైతుల బలహీనతను ఆసరాగా చేసుకుంటున్నారని పేర్కొన్నారు. అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వల్లే దళారులు రెచ్చిపోతున్నారని విమర్శించారు దిగుబడిపై ఆంక్షలు ఎందుకు ప్రస్తుతం మక్కజొన్న ఎకరానికి సగటున 40 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తోందని, కానీ అధికారులు కేవలం 24 క్వింటాళ్లకే పరిమితి విధించడం రైతులపై అన్యాయమని రాంబాబు ప్రశ్నించారు. మిగిలిన పంటను రైతులు ఎక్కడ అమ్ముకోవాలని నిలదీశారు. వాస్తవ దిగుబడి మొత్తాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. మార్క్ ఫైడ్ తక్షణ చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని రైతులు తమ పంటను ఏ మార్కెట్‌లోనైనా స్వేచ్ఛగా విక్రయించేలా మార్క్ ఫైడ్ ప్రత్యేక చర్యలు చేపట్టాలని రాంబాబు డిమాండ్ చేశారు. జిల్లా సరిహద్దుల పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేయకుండా వెంటనే కొనుగోళ్లు ముమ్మరం చేయాలని కోరారు. రైతుల సమస్యలు పరిష్కరించకపోతే బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు మొక్కజొన్న రైతులు తదితరులు పాల్గొన్నారు

# మానవత్వం చాటుకున్న రైసింగ్ స్టార్ యూత్ సభ్యులు

**- దేవమ్మ కుటుంబానికి రూ.25 వేల ఆర్థిక సాయం**



ప్రజాదివాస్

దామెర గ్రామానికి చెందిన దేవమ్మ కుటుంబానికి రైసింగ్ స్టార్ యూత్ సభ్యులు మరియు దాతల సహకారంతో రూ.25 వేల ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. బాధిత కుటుంబం ఆర్థికంగా వెనుకబడిన పరిస్థితిని గుర్తించి మానవతా దృక్పథంతో యువత ముందుకు వచ్చి ఈ సహాయ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వేల్పుల రాజ్ కుమార్ మాట్లాడుతూ,కష్టకాలంలో దేవమ్మ కుటుంబానికి అండగా నిలిచి మంచి మనసుతో ఆర్థిక సాయం అందించిన ప్రతి ఒక్క దాతకు, రైసింగ్ స్టార్ యూత్ సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. సమాజంలో సేవా భావంతో యువత ముందుకు రావడం అభినందనీయమని, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెందరికో ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.అలాగే భవిష్యత్తులో కూడా రైసింగ్ స్టార్ యూత్ సభ్యులు సమాజ సేవలో ముందుండి అవసరమైన వారికి సహాయం చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో 3వ వార్డు సభ్యులు దామెర అఖిల్-నితిన్, మంద కట్టయ్య, దౌడు సురేష్, దామెర లక్ష్మీనారాయణ, దామెర సతీష్, ఈసంపల్లి సందీప్, ఎడ్ల ప్రణయ్, దామెర నరేష్, ఎడ్ల ప్రేమ్ కుమార్, మామిడి వేణు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్‌లో 19న జాబ్ మేళా 50 ఖాళీల భర్తీకి అవకాశాలు

**- సి ఎస్ సి హెల్త్ కేర్‌లో ఫ్లెబోటమిస్ట్, నర్సింగ్, పారా మెడికల్ పోస్టులకు నియామకాలు - సంస్థ రిజనల్ మేనేజర్ వద్ది హరీష్**

**- నిరుద్యోగ యువత కోసం వరంగల్ ఉపాధి శాఖ పెద్దపీట**

ప్రజాదివాస్

వరంగల్ జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో నిరుద్యోగ యువత కోసం ఈ నెల 19వ తేదీన జాబ్ మేళా నిర్వహించబడుతున్నది. ప్రైవేట్ రంగంలో ఉద్యోగావకాశాలను అందించడానికి చేపట్టిన ఈ మేళాలో సి ఎస్ సి హెల్త్ కేర్ సంస్థలోని వివిధ విభాగాల్లో మొత్తం 50 ఉద్యోగాలు భర్తీ చేయనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి తెలిపారు.జాబ్ మేళా ఉదయం 11 గంటలకు, హనుమకొండలోని గవర్నమెంట్ ఐటీఐ (బాయ్స్), ములుగు రోడ్ వద్ద జరుగనుంది. 18 నుంచి 35 సంవత్సరాల మధ్య వయస్సు గల పురుషులు, మహిళలు దరఖాస్తు చేసుకోవచ్చు.సి ఎస్ సి హెల్త్ కేర్ సంస్థలో ఫ్లెబోటమిస్ట్ లు, పారా మెడికల్ స్టాఫ్, నర్సులు వంటి పోస్టుల కోసం నియామకాలు జరుగనున్నాయి. అర్హతలుగా బిఎస్సీ ఎం ఎల్ టి , ఎం ఎల్ టి , డి ఎం ఎల్ టి, బి ఎస్సీ నర్సింగ్ , జి ఎన్ ఎం , కోర్సులు ఉత్తీర్ణత అవసరం. ఎంపికైన వారికి 12,500 నుండి 25,000 వరకు జీతం ఉండనుంది.ఉద్యోగావకాశాలు వరంగల్, నెక్కొండ, నర్సంపేట, పర్వతగిరి, వర్ధన్నపేట, సంగెం , రాయపర్తి ప్రాంతాల్లో ఉండనున్నాయి.అభ్యర్థులు తమ విద్యార్హత సర్టిఫికేట్లు, బయోడేటాతో జాబ్ మేళాకు హాజరుకావాలని ఉపాధి శాఖ అధికారులు సూచించారు. మరిన్ని వివరాల కోసం జిల్లా ఉపాధి కార్యాలయం అధికారిక సోషల్ మీడియా పేజీ "డీ ఓ వరంగల్ " ను సందర్శించాలని తెలిపారు.






# పరామర్శలో...బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు రామ్ చందర్ గౌడ్ మాజీ ఏఎంసీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్ వర్మ



ప్రజాదివాస్

జగిత్యాల జిల్లా వెల్లటూరు మండలం మండల కేంద్రానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఆర్ఎంపీ డాక్టర్ గుండా జగదీశ్వర్ చేయి ఫ్రాక్చర్ అవడంతో విషయం తెలుసుకున్నా బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు చల్లూరి రామ్ చందర్ గౌడ్ ఏఎంసీ మాజీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్ వర్మ లు జగదీశ్వర్ ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్యం గురించి వాకప్ చేసినారు ఈ పరామర్శలో రంగు తిరుపతి కొప్పుల సురేష్ బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# 18 బాధితులకు 351500/- రూ విలువైన చెక్కులను అందజేసిన చిన్నరెడ్డి



ప్రజాదివాస్

పెబ్బేరు మండలం పట్టణానికి సంబంధించిన 18 మంది బాధితులకు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డి సీఎం సహాయనిధి చెక్కులను బాధితులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పేదవాని ఆరోగ్యాన్ని సురక్షితంగా ఉంచడం కోసం మెరుగైన వైద్య సేవతో పాటు ఆర్థిక సహాయం కూడా అందిస్తుందని వారు తెలిపారు. కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి నందిమల్ల యాదయ్య మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ శ్రీరంగాపురం సర్పంచ్ మద్దిలేటి రాంపురం ఈశ్వర్ రెడ్డి పాతపల్లి చంద్రశేఖర్ పి అనిల్ గంగాధర్ యాదవ్ చంద్రశేఖర్ ఎండి బాబా భాస్కర్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహ ఆవిష్కరణ చేసిన ఆసిఫాబాద్ ఎమ్మెల్యే




ప్రజాదివాస్

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం ఖిరిడి గ్రామంలో శ్రీ మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆసిఫాబాద్ ఎమ్మెల్యే శ్రీమతి కోవ లక్ష్మి మరియు బిఆర్ఎస్ (దీ=ూ) నాయకురాలు మర్సకోల సరస్వతి గారు జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో మాలి సంక్షేమ సంఘం గ్రామ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# దమ్మపేటలో ఫిట్ అండ్ యాక్టివ్ తెలంగాణ 2కే రన్

**- పరిగెత్తుతూ ఉత్సాహం నింపిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**

ప్రజాదివాస్

దమ్మపేట ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా ఆరోగ్యవంతమైన తెలంగాణ నిర్మాణమే లక్ష్యంగా సోమవారం దమ్మపేట మండల కేంద్రంలో గల గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఫిట్ అండ్ యాక్టివ్ తెలంగాణ 2కే రన్ కార్యక్రమాన్ని అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక యువత, విద్యార్థులు, పోలీస్ శాఖ, పంచాయతీ రాజ్ శాఖ, విద్యా శాఖ తదితర అధికారులు,



క్రీడాభిమానులు పాల్గొని ఉత్సాహంగా పాల్గొని పరిగెత్తారు. ఈ క్రమంలో ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ప్రతి ఒక్కరూ రోజూ వ్యాయామం, నడక, క్రీడలను జీవితంలో భాగంగా చేసుకోవాలని ఎమ్మెల్యే జారే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిని అభినందించి యువత చెడు వ్యాసనాల వైపు వెళ్లకుండా క్రీడల పై ఆసక్తి చూపాలని సూచించారు. మండలానికి ఒక క్రీడా మైదానం, క్రీడా వారోత్సవాల్లో భాగంగా ఏదొక ఒక ప్రతీ పంచాయతీ పరిధిలో నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, ఎంపీడీవో రవీందర్ రెడ్డి, ఎం.ఈ.ఓ జగపతి, ఎస్సై సాయి కిషోర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కక్కిరాల రమేష్, కార్యదర్శి బండి అనంత కుమార్, చిన్నశెట్టి యుగంధర్, చిట్టిబాబు, గోపి, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కాకా రమేష్, వనమాల శ్రీనివాసరావు, రొయ్యల కుమార్, అన్నవరపు నాగేంద్రరావు, పిట్టల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# సొంత భూమి కబ్జా యత్నంపై కలెక్టర్‌కు బాధితురాలి ఫిర్యాదు

ప్రజాదివాస్

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామానికి చెందిన గిరవేన కొమురమ్మ తన సొంత స్థలాన్ని అక్రమంగా కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపిస్తూ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సోమవారం కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ నెం. 3972/2025కు సంబంధించిన తన సొంత భూమిలో ఆత్మకూరు రాజయ్యతో పాటు అతని కుటుంబ సభ్యులు అక్రమంగా ప్రవేశించి గోడ నిర్మాణం చేపట్టారని ఆరోపించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి సహకారంతో ఈ దౌర్జన్యానికి పాల్పడుతున్నారని తెలిపారు. ఈ వివాదంపై తాను న్యాయస్థానాన్ని ఆశ్రయించగా, హుజూరాబాద్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఐఏ నెం. 7605/2026, ఓఎస్ నెం. 950/2026 కేసుల్లో తాత్కాలిక ఇంజక్షన్ ఆర్డర్ జారీ చేసిందని పేర్కొన్నారు. అయినప్పటికీ కోర్టు ఉత్తర్వులను పట్టించుకోకుండా ప్రత్యర్థులు గోడ నిర్మాణాన్ని కొనసాగిస్తూ తమ కుటుంబాన్ని బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక పోలీసులకు కోర్టు ఉత్తర్వులు సమర్పించినప్పటికీ సరైన రక్షణ కల్పించడం లేదని, తప్పుడు కేసులతో




వేధింపులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. తమకు ప్రాణహాని ఉందని పేర్కొంటూ, అక్రమ నిర్మాణాన్ని తొలగించి న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు.

# నూతన సబ్ ఇన్-స్పెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన పాత్రికేయులు

**- తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సన్మానం**

ప్రజాదివాస్

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం పదరా మండలం లో నూతనంగా విధులు చేపట్టిన సబ్ ఇన్-స్పెక్టర్ వినోద్ కుమార్ ని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు దుమార్ల భాస్కర్ ఆదేశాల మేరకు కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ యువతను మాదకద్రవ్యాలకు దూరంగా




ఉండేలా కృషి చేస్తానని అందుకు విలేకరుల సహాయ సహకారాలు కూడా డిపార్ట్మెంట్ కి ఉండాలని సూచించారు. విలేఖరులతో మండలంలోని పలు సమస్యలపై చర్చించి అన్నివేళలా అందుబాటులో ఉంటానని ఎస్ఐ హామీ ఇచ్చారు. తదనంతరం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు పెరుమాండ్ల వెంకటేష్ ఆధ్వర్యంలో ఎస్ఐ వినోద్ కుమార్ ను శాలువాతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా జిల్లా ఈసీ కమిటీ సభ్యురాలు గుంత సరిత మరియు ప్రచార కార్యదర్శి జి. లక్ష్మీనారాయణ, రిపోర్టర్లు యు. మహేష్, చిక్కుడు అమృత్ మోహన్, కాలూరి మల్లేష్, పంబ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆన్ లైన్ మందుల డెలివరీకి వ్యతిరేకంగా మెడికల్ షాపులు బంద్

ప్రజాదివాస్

ఆల్ ఇండియా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ పిలుపు మేరకు మే 20వ తేదిన బుధవారం మెడికల్ షాపులు బంద్ చేస్తున్నామని దమ్మపేట, అశ్వారావుపేట మండలాలకు చెందిన మెడికల్ షాప్ యజమానులు సోమవారం అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ, సర్కిల్ ఇన్స్పెక్టర్, సబ్ ఇన్స్పెక్టర్ లను కలిసి మెమొరాండం ఇచ్చారు. ఈ సందర్భంగా బంద్ చేసే రోజున ప్రమాదకర పరిస్థితి ఉంటే షాప్ తెరిసి మందులు ఇస్తామని తెలియజేశారు. ఈ బంద్ చేయడానికి కారణం ఆన్ లైన్ మందులు డెలివరీ అన్నారు. మందుల అమ్మకం అనేది ఒక వృత్తి మరియు సేవ అలాంటిది కార్పొరేట్ సంస్థల భారీ డిస్కౌంట్ పేరుతో అమ్మకాలు చేస్తూ లక్షలాది మంది కెమిస్టుల మనుగడను ప్రశ్నార్థకం అయ్యింది అని ప్రజారోగ్యాన్ని రక్షించలన్నా ఆన్ లైన్ అమ్మకాలు ఆపాలని దమ్మపేట, అశ్వారావుపేట మండలాల ఉమ్మడి కెమిస్ట్ ఒ డ్రగ్గిష్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు కొనిజర్ల ఉమామహేశ్వరరావు తెలియజేశారు. కావున ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట, అశ్వారావుపేట





మెడికల్ షాప్ యజమానులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులు ప్రారంభించిన సర్పంచ్ భూపల్లి రాజయ్య



ప్రజాదివాస్

జగిత్యాల జిల్లా వెల్గటూరు మండలం స్తంభంపల్లి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం ముందు చెరువు సరిహద్దులో ఉపాధి హామీ పనుల ద్వారా త్రోవ ఏర్పాటుకు ఉపాధి హామీ పనులా తో ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఉపాధి హామీ పనులు ప్రారంభించిన సర్పంచ్ భూపెల్లి రాజయ్య ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ యాగండ్ల గంగయ్య వార్డు సభ్యుడు శివకుమార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు హరి ప్రశాంత్ వార్డు సభ్యులు ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు